http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

శనివారం 13 సెప్టెంబర్ 2025

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828


## 13 నుంచి 15 వరకు ప్రధాని ఐదు రాష్ట్రాల పర్యటన

- మిజోరం, అస్సాం పశ్చిమబెంగాల్ బీహార్ రాష్ట్రాలు ఉన్నాయి
- ఈ పర్యటనల్లో భాగంగా ప్రధాని మొత్తం రూ.71,850 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- కోల్‌కతాలో 16వ 'కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్-2025' ని ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు.
- మణిపూర్‌లోని చురాచంద్‌పూర్‌లో రూ.7,300 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



## భారత ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం


- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, ప్రముఖులు
- ఇటీవలి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై గెలుపు
- మహారాష్ట్ర గవర్నర్ పదవికి నిన్ననే రాజీనామా
- ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం నుంచి కీలక పదవికి ఎంపిక



## సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయి



- బొగ్గు బ్లాక్‌లు దక్కకపోవడంతో సింగరేణి ఇబ్బందులు ఎదుర్కొంటోంది: భట్టి విక్రమార్క
- సింగరేణి బోర్డు కీలక నిర్ణయం.. ఖనిజాల తవ్వకాలపై ఫోకస్..
- బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లోనూ పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం
- సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతోపాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం



## సెప్టెంబర్ 15 నుంచి రుతుపవనాల తిరోగమనం

- సాధారణంగా జూన్ ఒకటో తేదీన కేరళలో నైరుతీ రుతుపవనాలు ఎంటర్ అవుతాయి
- ఆ తర్వాత జూలై 8వ తేదీ వరకు దేశవ్యాప్తంగా వర్షాలు నమోదు అవుతాయి.
- ఈ ఏడాది పశ్చిమ రాజస్థాన్ నుంచి రుతుపవనాలు సెప్టెంబర్ 15వ తేదీ నుంచే తిరోగమనం చెందనున్నట్లు ఐఎండీ ఒక ప్రకటన

## గోదావరి, కృష్ణా పుష్కరాలపై
# స్పెషల్ ఫోకస్

- టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు
- శాశ్వత ప్రాతిపదికన సెంట్రిక్ ఘాట్స్ ఏర్పాట్లపై దిశానిర్దేశం
- టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యం
- గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు



హైదరాబాద్

గోదావరి, కృష్ణా పుష్కరాల నిర్వహణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు. శాశ్వత ప్రాతిపదికన సెంట్రిక్ ఘాట్స్ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత - మిగతా3లో


## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల
# చోరీకి పాల్పడింది

- ఓట్ల చోరీపై మాట్లాడే రాహుల్.. దీనికి ఏం సమాధానం చెప్తారు?
- పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాహుల్ ఫోటోలు దిగారు.. ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఏంటీ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంపై మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. తమ పార్టీని వీడిన పలువురు కాంగ్రెస్‌లో చేరారని బీఆర్ఎస్ అంటుంటే, వారు తమ పార్టీలో చేరలేదని కాంగ్రెస్ అంటోంది. అయితే దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల చోరీకి పాల్పడిందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాహుల్ ఫోటోలు దిగారని, ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఏంటని ప్రశ్నించారు. ఓట్ల చోరీపై మాట్లాడే రాహుల్.. దీనికి ఏం సమాధానం చెప్తారని నిలదీశారు కేటీఆర్. ఇక తాము కాంగ్రెస్‌లో చేరలేదని ఎవరిపై అయితే ఆరోపణలు - మిగతా3లో




## భారత సైనికుల్ని కరిగించేందుకు చైనా ఆయుధాలు

- అమెరికా సెనెటర్ సంచలన వ్యాఖ్యలు
- ఐదు సంవత్సరాల క్రితం వివాదాస్పద సరిహద్దు వద్ద ఘర్షణపడ్డాయి
- అప్పుడు చైనా విద్యుదయస్కాంత ఆయుధాలను ఉపయోగించింది"
- "సుదీర్ఘకాలంగా చైనా, భారత్ మధ్య సంబంధాలు విశ్వాసలేమితో కొనసాగుతున్నాయి.

## భారత్‌ను చైనాకు దూరం చేయడమే మా ప్రాధాన్యం

- భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ కీలక వ్యాఖ్యలు
- భారత్‌ను యూఎస్ వైపునకు తీసుకురావడం అత్యంత ముఖ్యమైన విషయమని
- తమ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్ఎన్‌జీ కోసం భారత్ ప్రధాన మార్కెట్ కావాలి
- యూఎస్ మొత్తం జనాభా కంటే భారత్‌లో మధ్యతరగతి ప్రజలే ఎక్కువ
- ఆ దేశ మార్కెట్ అమెరికాకు అపారమైన అవకాశాలను అందిస్తుంది




## టీడీపీపైనే
# బీజేపీ భారం!

- తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మరోసారి క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం
- ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రభావవంతమైన పార్టీగా ఎదిగింది
- రాష్ట్ర విభజన తర్వాత మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో ఉనికి కోల్పోయింది. అయినా సరే అక్కడ క్యాడర్ కొనసాగుతోంది.
- ప్రధానంగా సెటిలర్స్ ఉన్న గ్రేటర్ హైదరాబాద్, ఖమ్మం వంటి జిల్లాల్లో ఇప్పటికీ టిడిపి జెండాలు కనిపిస్తూనే ఉన్నాయి
- అయితే ఇప్పుడు మరోసారి గ్రేటర్లో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం

హైదరాబాద్

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మరోసారి క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రభావవంతమైన పార్టీగా ఎదిగింది. సుదీర్ఘకాలం అధికారంలో ఉంది. ప్రతిపక్ష పాత్ర కూడా పోషించింది. రాష్ట్ర విభజన తర్వాత మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో ఉనికి కోల్పోయింది. అయినా సరే అక్కడ క్యాడర్ కొనసాగుతోంది. ప్రధానంగా సెటిలర్స్ ఉన్న గ్రేటర్ హైదరాబాద్, ఖమ్మం వంటి జిల్లాల్లో ఇప్పటికీ టిడిపి జెండాలు కనిపిస్తూనే ఉన్నాయి. అయితే ఇప్పుడు మరోసారి గ్రేటర్లో - మిగతా3లో


## సుప్రీంకోర్టులో సెల్ఫీలు, రీల్స్ ఇక కుదరదు



- హై సెక్యూర్టీ ఏరియాలో ఫోటోలు, వీడియోలు బ్యాన్
- ఒకవేళ ఎవరైనా ఈ నియమావళి ఉల్లంఘిస్తే, వారిపై కఠిన చర్యలు
- శుక్రవారం కోర్టు సెక్రటరీ జనరల్ ఈ సర్క్యూలర్ జారీ
- ఆ ఆదేశాలు లాయర్లు, ఫిర్యాదుదారులు, ఇంటర్న్‌లు, న్యాయ క్లర్క్‌లు, స్టాఫ్, విజిటర్స్‌కు వర్తించనున్నాయి
- కేవలం అధికార ప్రోగ్రామ్‌లకు మాత్రమే ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ అనుమతి

# భారత ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం

**న్యూఢిల్లీ:** భారత దేశపు 15వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేశారు. శుక్రవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు, కేంద్ర మంత్రులు పలువురు ఎన్డీయే కూటమి సీఎంలు, మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, జగ్దీప్ ధన్‌ఖడ్ సహా మాజీ ఉపరాష్ట్రపతులూ పాల్గొన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈ నెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. ఓటమి తర్వాత జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్ను స్వామి రాధాకృష్ణన్. 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో ఆయన జన్మించారు. కాంగ్రెస్ సానుభూతిపరులైన వ్యవసాయ కుటుంబంలో ఈయన జన్మించారు. పదహారో ఏట నుంచి ఆర్‌ఎస్‌ఎస్, జన్‌సంఘ్‌లతో కలిసి పనిచేశారు. సామాజికంగా, ఆర్థికంగా బలమైన కొంగు వెల్లాలర్ (గౌండర్) సామాజికవర్గం నుంచి వచ్చిన ఆయన బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చేశారు. 1998 లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులోని కోయంబత్తూరు స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా 1.5 లక్షల ఆధిక్యంతో విజయం సాధించారు. 1999 ఎన్నికల్లో అక్కడినుంచే నెగ్గారు. వాజ్‌పేయీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే 2000లో రాధాకృష్ణన్ కేంద్రమంత్రి కావాల్సి ఉంది. మరో సీనియర్ నేత పొన్ రాధాకృష్ణన్ అప్పట్లో ఆ అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. ఇద్దరి పేర్లూ ఒకటే కావడంతో అలాంటి పొరపాటు జరిగిందని చెబుతారు. చిన్న వయసులోనే



ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి ఆకర్షితులైన రాధాకృష్ణన్, తన 16వ ఏటనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. తమిళనాడు బీజేపీలో కార్యదర్శిగా, అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1998, 1999 లోక్‌సభ ఎన్నికల్లో కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలుపొందారు. తన అనుచరులు ఆయన్ను 'తమిళనాడు మోదీ' అని పిలుచుకుంటారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన జార?ండ్ గవర్నర్‌గా, తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ సేవలు అందించారు. ఇక.. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా పనిచేశారు. 2004 నుంచి 2007 వరకు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2014, 2019 ఎన్నికల్లో ఓడిపోయారు. అయినప్పటికీ పార్టీలో 'తమిళనాడు మోదీ'గా ఈయన పేరుపొందారు. ఆపై.. రాధాకృష్ణన్ 2023 ఫిబ్రవరి 12న జార?ండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. కొన్నాళ్లు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. 2024 జులై 27 నుంచి మహారాష్ట్ర గవర్నర్‌గా ఉండి.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో నెగ్గడంతో ఆ హోదాకు రాజీనామా చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, ఆర్.వెంకటరామన్‌ల తర్వాత తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి పీఠాన్ని అధిరోహించిన మూడోవ్యక్తిగా, దక్షిణాది నుంచి ఏడో వ్యక్తిగా రికార్డులకెక్కారు. ఉపరాష్ట్రపతిగా ఆయన పదవీకాలం 2030 వరకు ఉంటుంది.

# ఐఐటీ ఖరగ్‌పూర్ యూటర్న్..
# వెజ్, నాన్-వెజ్ విద్యార్థులకు ప్రత్యేక సీటింగ్ నోటీసు రద్దు


**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ఖరగ్‌పూర్ యూటర్న్ తీసుకున్నది. క్యాంపస్‌లోని హాస్టల్ డైనింగ్ హాల్‌లో వెజ్, నాన్-వెజ్ విద్యార్థులకు వేర్వేరుగా సీటింగ్ కోసం జారీ చేసిన నోటీసును రద్దు చేసింది. హాస్టల్ విద్యార్థులతోపాటు పూర్వ విద్యార్థుల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో వెనక్కి తగ్గింది. ఆగస్ట్ 16న బీఆర్ అంబేద్కర్ డైనింగ్ హాల్‌లో శాఖాహారం, మాంసాహారం విద్యార్థుల కోసం విడిగా సీటింగ్ కేటాయించారు. విద్యార్థులు ఆ మేరకు ఆయా సీట్లలో కూర్చోవాలని నోటీస్ జారీ చేశారు. కాగా, క్యాంపస్‌లోని హాస్టల్స్‌లో నివసించే విద్యార్థులు ఈ చర్యను విమర్శించారు. ఈ విషయం తెలిసిన పూర్వ విద్యార్థులు కూడా దీనిని తప్పుపట్టారు. ఈ చర్య విద్యార్థుల మధ్య విభజనకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఐఐటీ ఖరగ్‌పూర్ యాజమాన్యం వెనక్కి తగ్గింది. బీఆర్ అంబేద్కర్ డైనింగ్ హాల్‌లో వెజ్, నాన్ వెజ్ విద్యార్థులకు ప్రత్యేక సీటింగ్ నోటీసును సెప్టెంబర్ 8న రద్దు చేసింది. మరోవైపు ఉన్నత అధికారులకు తెలియకుండా ఈ నోటీసు జారీ అయ్యిందని ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ సుమన్ చక్రవర్తి తెలిపారు. దీని గురించి తెలిసిన వెంటనే



ఉన్నతాధికారులను సంప్రదించి ఆ నోటీస్‌ను రద్దు చేసినట్లు చెప్పారు. విద్యాసంస్థలో ఆహార ప్రాధాన్యతల ఆధారంగా ఎలాంటి విభజన ఉండకూడదని ఆయన అన్నారు.

# భారత సైనికుల్ని కరిగించేందుకు చైనా ఆయుధాలు

**ఇంటర్నెట్‌డెస్క్:** అమెరికా సెనెటర్ బిల్ హాగెర్టీ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత సైనికులను కరిగించేందుకు చైనా విద్యుదయస్కాంత ఆయుధాలను వాడిందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందట సరిహద్దు ఘర్షణ సందర్భంగా డ్రాగన్ వాటిని మోహరించిందని పేర్కొన్నారు. పరోక్షంగా గల్వాన్ ఘర్షణను ప్రస్తావించారు. "సుదీర్ఘకాలంగా చైనా, భారత్ మధ్య సంబంధాలు విశ్వాసలేమితో కొనసాగుతున్నాయి. ఐదు సంవత్సరాల క్రితం వివాదాస్పద సరిహద్దు వద్ద ఘర్షణపడ్డాయి. అప్పుడు చైనా విద్యుదయస్కాంత ఆయుధాలను ఉపయోగించింది" అని బిల్ వ్యాఖ్యలు చేశారు. భారత్-చైనా సైనికుల మధ్య 2020లో గల్వాన్ లోయలో ఘర్షణ జరిగింది ఈ సమయంలో ఇరు దేశాల సైనికులు రాళ్లు, కర్రలతో తలపడ్డారు. ఈ ఘర్షణల్లో 20 మంది భారత జవాన్లు అమరులయ్యారు. తమవైపు ఐదుగురు సైనికులు మరణించినట్లు చైనా చెప్పింది. అయితే మృతుల సంఖ్య అంతకంటే ఎక్కువే ఉండొచ్చని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఘటన తర్వాత రెండు దేశాల



సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. అయితే, ఇటీవల కాలంలో రెండు దేశాల సంబంధాలు కాస్త మెరుగుపడుతోన్న వాతావరణం నెలకొంది. వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ గతేడాది కీలక గస్తీ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్‌ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈ క్రమంలోనే కొన్ని రోజుల క్రితం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏడేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటించారు. ఎస్‌సీఓ సదస్సులో పాల్గొన్నారు. అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగిస్తోన్న తరుణంలో ఈ పర్యటన జరిగింది. ఇది అమెరికాకు షాకిచ్చింది. ఈ నేపథ్యంలోనే సెనెటర్ వ్యాఖ్యలు రావడం గమనార్హం. ఇదిలా ఉంటే.. భారత్‌ను చైనాకు దూరం చేసి యూఎస్‌కు దగ్గర చేసుకోవడమే తమ ప్రాధాన్యమని దీనికిముందు అమెరికా రాయబారి సెర్గీ గోర్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. భారత ప్రభుత్వం, అక్కడి ప్రజలతో యూఎస్ సంబంధాలు దశాబ్దాల నాటివన్నారు. చైనీయులతో కంటే తమతోనే వారికి గొప్ప స్నేహం ఉందన్నారు. తమ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్‌ఎన్‌జీ కోసం భారత్ ప్రధాన మార్కెట్ కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొనసాగుతున్న వాణిజ్య చర్చలు కూడా ఆ దిశగానే ఉన్నాయన్నారు.

# భారత్‌ను చైనాకు దూరం చేయడమే మా ప్రాధాన్యం

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్-అమెరికాల మధ్య టారిఫ్ వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఇరుదేశాల మధ్య సంబంధాలపై భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను చైనాకు దూరం చేసి యూఎస్‌కు దగ్గర చేసుకోవడమే తమ ప్రాధాన్యమన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

భారత్‌ను యూఎస్ వైపునకు తీసుకురావడం అత్యంత ముఖ్యమైన విషయమని గోర్ పేర్కొన్నారు. ఈక్రమంలో దాన్ని చైనా నుంచి దూరం చేయాల్సిఉందన్నారు. తమ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్‌ఎన్‌జీ కోసం భారత్ ప్రధాన మార్కెట్ కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొనసాగుతున్న వాణిజ్య చర్చలు కూడా ఆ దిశగానే ఉన్నాయన్నారు. యూఎస్ మొత్తం జనాభా కంటే భారత్‌లో మధ్యతరగతి ప్రజలే ఎక్కువన్నారు. ఆ దేశ మార్కెట్ అమెరికాకు అపారమైన అవకాశాలను అందిస్తుందన్నారు.

**రష్యా చమురు కొనుగోలు ఆపేస్తేనే.. భారత్‌తో చర్చలు: అమెరికా మంత్రి**

ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న అడ్డంకులు త్వరలోనే



తొలగిపోతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం, అక్కడి ప్రజలతో యూఎస్ సంబంధాలు దశాబ్దాల నాటివన్నారు. చైనీయులతో కంటే తమతోనే వారికి గొప్ప స్నేహం ఉందన్నారు. భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, ఇతర ప్రతినిధులను ట్రంప్ అమెరికాకు ఆహ్వానించారని గోర్ పేర్కొన్నారు. వారు, అమెరికా వాణిజ్య ప్రతినిధి రాయబారి జామిసన్ గ్రీర్‌తో సమావేశమవుతారని వెల్లడించారు. ఈసమావేశంలో ఆశించదగిన ఒప్పందం జరిగే అవకాశం ఉందన్నారు. అమెరికా ప్రజల ప్రయోజనాలు, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాలను తాము కుదుర్చుకుంటామన్నారు.

**ఈ ఏడాది చివర్లో భారత్‌కు ట్రంప్..?**

నవంబరులో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉందని సెర్గీ గోర్ తెలిపారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నార న్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు.

**భారత్‌పై సుంకాలకు.. జీ7 దేశాలపై ఒత్తిడి..!**

ఇదిలాఉండగా.. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగింపునకు రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని అమెరికా చూస్తోంది. అందులో భాగంగా ఆయా దేశాలపై 50-100 శాతం సుంకాలు విధించాలని జీ7 దేశాలపై ట్రంప్ సర్కారు ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. జీ7 దేశాల ఆర్థిక మంత్రులు శుక్రవారం (అమెరికా కాలమానం ప్రకారం) వీడియో కాల్‌లో మాట్లాడుకున్నారు. ఇందులో సుంకాల విధింపుపై చర్చించుకున్నట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది.

## 13 నుంచి 15 వరకు
## ప్రధాని ఐదు రాష్ట్రాల పర్యటన

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మణిపూర్ సహా ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఆ ఐదు రాష్ట్రాల్లో మిజోరం, అస్సాం పశ్చిమబెంగాల్ బీహార్ రాష్ట్రాలు ఉన్నాయి. ఈ నెల 13 నుంచి 15 వరకు అంటే రేపటి నుంచి సోమవారం వరకు ఈ పర్యటనలు జరగనున్నాయి. ఈ పర్యటనల్లో భాగంగా ప్రధాని మొత్తం రూ.71,850 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాన మంత్రి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. శనివారం ఉదయం 10 గంటలకు మిజోరం రాజధాని ఐజ్వాల్‌లో రూ.9000 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసే బహిరంగసభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12.30 గంటలకు మణిపూర్‌లోని చురాచంద్‌పూర్‌లో రూ.7,300 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఇంఫాల్‌లో రూ.1200 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించి బహిరంగసభలో మాట్లాడనున్నారు. సాయంత్రం 5 గంటలకు అస్సాం రాజధాని గువాహటికి చేరుకోనున్నారు. అక్కడ భారత రత్న భూపేన్ హజారికా 100వ జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు. ఆదివారం అస్సాంలో రూ.18,530 కోట్ల విలువైన పారిశ్రామిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11 గంటలకు దర్రాంగ్‌లో వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం అస్సాం బయో ఇథనాల్ ప్రైవేట్ లిమెటెడ్‌ను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు గోలాఘాట్‌లో నుమాలిగఢ్ రిఫైనరీని ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో 16వ 'కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్-2025' ని ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. అనంతరం బీహార్‌కు వెళ్లి పూర్ణియా ఎయిర్‌పోర్టు కొత్త టెర్మినల్ బిల్డింగును ప్రారంభిస్తారు. అనంతరం పూర్ణియాలో రూ.36 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడ బహరింగసభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత నేషనల్ మఖానా బోర్డును ప్రారంభిస్తారు.

## సెప్టెంబర్ 15 నుంచి రుతుపవనాల తిరోగమనం



**న్యూఢిల్లీ:** సెప్టెంబర్ 15వ తేదీ నుంచి వాయవ్య భారతం నుంచి నైరుతీ రుతుపవనాలు తిరోగమనం చెందనున్నట్లు ఇవాళ భారతీయ వాతావరణ శాఖ తెలిపింది. సాధారణంగా జూన్ ఒకటో తేదీన కేరళలో నైరుతీ రుతుపవనాలు ఎంటర్ అవుతాయి .ఆ తర్వాత జూలై 8వ తేదీ వరకు దేశవ్యాప్తంగా వర్షాలు నమోదు అవుతాయి. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి వాయవ్య భారతం నుంచి రుతుపవనాలు తగ్గుతూ అక్టోబర్ 15వ తేదీ నాటికి పూర్తిగా కనుమరుగు అవుతాయి. అయితే ఈ ఏడాది పశ్చిమ రాజస్థాన్ నుంచి రుతుపవనాలు సెప్టెంబర్ 15వ తేదీ నుంచే తిరోగమనం చెందనున్నట్లు ఐఎండీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది రుతుపవనాలు.. జూలై 8 కంటే 9 రోజులు ముందుగానే దేశం మొత్తం కమ్మేశాయి. 2020 తర్వాత తొలిసారి రుతుపవనాలు జూన్ 26వ తేదీ కన్నా ముందు కవర్ చేశాయి. ఈ ఏడాది మే 24వ తేదీన కేరళకు రుతుపవనాలు చేరుకున్నాయి. 2009 తర్వాత ఈసారి అనుకున్న తేదీ కన్నా ముందుగా ప్రవేశించాయి. ఆ ఏడాది మే 23వ తేదీన రుతుపవనాలు ప్రవేశించాయి. ఈ ఏడాది వర్షాకాలంలో దేశవ్యాప్తంగా 836.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. సాధారణంగా 778.6 ఎంఎం వర్షం కురుస్తుంది. అయితే దాని కంటే ఏడు శాతం అధికంగా వర్షం పడింది. ఈసారి 106 శాతం వర్షం నమోదు అయ్యే అవకాశాలు ఉన్నట్లు మే నెలలో ఐఎండీ అంచనా వేసింది. 96 నుంచి 104 శాతం మధ్య వర్షం నమోదు అయితే, గత 50 ఏళ్ల నుంచి దాన్ని నార్మల్‌గా భావిస్తున్నారు.

## సుప్రీంకోర్టులో సెల్ఫీలు, రీల్స్ ఇక కుదరదు..



**న్యూఢిల్లీ:** ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీపై సుప్రీంకోర్టు లో నిషేధం విధించారు. హై సెక్యూర్టీ జోన్‌లో ఫోటోలు, వీడియోలు తీయడం ఇక చెల్లదు. ఒకవేళ ఎవరైనా ఈ నియమావళి ఉల్లంఘిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. శుక్రవారం కోర్టు సెక్రటరీ జనరల్ ఈ సర్క్యులర్ జారీ చేశారు. ఆ ఆదేశాలు లాయర్లు, ఫిర్యాదుదారులు, ఇంటర్న్‌లు, న్యాయ క్లర్క్‌లు, స్టాఫ్, విజిటర్స్‌కు వర్తించనున్నాయి. కేవలం అధికార ప్రోగ్రామ్‌లకు మాత్రమే ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ అనుమతించనున్నారు. కెమెరాలు, ట్రైపాడ్లు, సెల్ఫీ స్టిక్‌లు, మొబైల్ ఫోన్ల ద్వారా వీడియోలు, రీల్స్ చేయడాన్ని సుప్రీంకోర్టులో బ్యాన్ చేశారు. హై సెక్యూర్టీ జోన్‌లో ఉన్న లాన్ ఏరియా కూడా నిషేధం ప్రదేశం కిందకు వస్తుంది. మీడియా వ్యక్తులు కూడా తమ ఇంటర్వ్యూలు, లైవ్ బ్రాడ్‌కాస్ట్‌లు.. నిర్దేశిత లో సెక్యూర్టీ జోన్ నుంచి చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా రిపోర్టర్ ఆ నియయావళి ఉల్లంఘిస్తే, అతనికి హై సెక్యూర్టీ జోన్‌లో నెల రోజుల పాటు నిషేధం విధించనున్నారు. ఆదేశాలు ఉల్లంఘించే అడ్వకేట్లు, ఇంటర్న్‌లు, న్యాయ సిబ్బందిని సంబంధిత బార్ అసోసియేషన్లకు ఫిర్యాదు చేస్తారు. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు. హై సెక్యూర్టీ జోన్‌లో ఎవరు ఫోటోలు, వీడియోలు తీసినా వారిని అడ్డుకునే అధికారం సెక్యూర్టీ సిబ్బందికి ఉంటుంది.

## ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు

ఢిల్లీ: ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు రావడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. దీంతో పలు బెంచ్‌ల న్యాయమూర్తులు.. కోర్టు కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపేశారు. హైకోర్టు ప్రాంగణం ఖాళీ చేయాలని న్యాయవాదులకు భద్రతా సిబ్బంది సూచించారు. బెదిరింపు మెయిల్‌తో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. హైకోర్టు ఆవరణలో మూడు ప్రదేశాల్లో ఆర్డీఎక్స్ అమర్చామని.. పాక్‌తో ఐసిస్‌తో సంబంధాలున్నట్లు మెయిల్‌లో ప్రస్తావించారు. గత నెలలో కూడా పలు స్కూళ్లకు బాంబు బెదిరింపు ఫోన్‌కాల్స్, మెయిల్స్ రావడంతో అప్రమత్తమైన అధికారులు తనిఖీలు చేపట్టిన సంగతివ తెలిసిందే. ఈమెయిల్స్ వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు సైబర్ ఫోరెన్సిక్ దర్యాప్తు చేపడుతున్నారు. ఈ క్రమంలో.. అంతర్జాతీయ అడ్రస్‌లు, వర్చువల్ ప్రాక్సీలు వాడుతున్నట్లు గుర్తించారు. స్కూల్స్, కోర్టులు, గవర్నమెంట్ ఆఫీసులు, బహిరంగ ప్రాంతాలు, ఆఖరికి విమానాల్లోనూ బాంబు ఉందంటూ బెదిరింపులు ఎక్కువగా వస్తున్నాయి.

# టీడీపీపైనే బీజేపీ భారం!

-మొదటిపేజీ తరువాయి

తెలుగుదేశం పార్టీ క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తికరంగా మారుతోంది. ఇక్కడి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ స్థానానికి ఎన్నిక అనివార్యంగా మారింది. ఈ ఏడాది చివర్లో ఎన్నిక జరిగే అవకాశం ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తో పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ప్రకటన రావచ్చు అని అంచనా వేస్తున్నారు. దీంతో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కుతున్నాయి. ప్రధాన పార్టీలు పోటీకి సిద్ధపడుతున్నాయి. కానీ అందరి చూపు తెలుగుదేశం పార్టీ పైనే ఉంది. 2014లో మాగంటి గోపీనాథ్ తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే తెలంగాణలో మారిన రాజకీయ ముఖచిత్రంతో ఆయన కెసిఆర్ వెంట అడుగులు వేస్తారు. జూబ్లీహిల్స్ అనేది సెటిలర్స్ ఎక్కువగా ఉండే ప్రాంతం. అయితే మొన్నటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. అప్పట్లో ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు అరెస్ట్ అయ్యారు. ఆ సమయంలో ఎన్నికలు రావడంతో టిడిపి బరిలో దిగలేదు. అయితే ఇప్పుడు కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టిడిపి పోటీ చేసే ఛాన్స్ లేదు. అందుకే ఆ పార్టీ మద్దతు కూడగట్టేందుకు అటు బిఆర్ఎస్, ఇటు బిజెపి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే గోపీనాథ్ అనారోగ్యంతో మృతి చెందడంతో.. వచ్చిన ఉప ఎన్నికను ఏకగ్రీవం చేయాలని బిఆర్ఎస్ భావిస్తోంది. కానీ కాంగ్రెస్ పార్టీ ఒప్పుకునే పరిస్థితిలో లేదు. ఇక్కడ బీసీ నేత నవీన్ యాదవ్ కు ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. నవీన్ యాదవ్ తండ్రి శ్రీశైలం యాదవ్ కు టిడిపి తో మంచి సంబంధాలు ఉన్నాయి. అందుకే టిడిపి ఓటర్లు నవీన్ యాదవ్ పై మొగ్గు చూపుతారని రేవంత్ అంచనా వేస్తున్నారు. మరోవైపు టిఆర్ఎస్ అభ్యర్థిగా దివంగత మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులను బరిలో దించేందుకు కేసిఆర్ నిర్ణయించారు. 2014లో మాగంటి గోపీనాథ్ టిడిపి ద్వారా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఈ నియోజకవర్గంలో కమ్మ సామాజిక వర్గంతో పాటు సెటిలర్స్ అధికంగా ఉన్నారు. వీరంతా టిడిపి సానుభూతిపరులే. మాగంటి కుటుంబం ఇప్పటికీ చంద్రబాబు కుటుంబంతో సన్నిహితంగా మెలుగుతూ వచ్చింది. అందుకే గోపీనాథ్ మృతి చెందినప్పుడు మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు పరామర్శకు వచ్చారు. మొన్న ఆ మధ్య జూబ్లీహిల్స్ కు సంబంధించి మాట్లాడేందుకు కేటీఆర్ నారా లోకేష్ ను కలిసినట్టు కామెంట్స్ వినిపించాయి. స్వయంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ ఆరోపణలు చేశారు. ఇంకోవైపు ఏపీలో తెలుగుదేశం పార్టీతో కీలక భాగస్వామిగా ఉంది భారతీయ జనతా పార్టీ. కేంద్రంలో సైతం టిడిపి కీలక భాగస్వామి. సుదీర్ఘకాలం పొత్తు ద్వారా ముందుకు వెళ్లాలని ఆ రెండు పార్టీలు ఒక నిర్ణయం తీసుకున్నాయి. అందుకే ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సైతం బిజెపి తప్పకుండా టిడిపి సహకారం కోరే అవకాశం ఉంది. బిజెపి సైతం టిడిపి మూలాలు ఉన్న నేతకు టికెట్ ఇచ్చేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. అందుకే ఇప్పుడు తెలుగుదేశం పార్టీ తెలంగాణ లో ముద్ర చాటుకునే అవకాశం వచ్చింది. మరి టిడిపి నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి

# వానలు, వరదలతో అన్నదాత ఘోష


**అదిలాబాద్ :** నిర్మల్ జిల్లాలో గత నెల 27 నుంచి కురిసిన వర్షాలు అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. వాన కాలంలో సాగుచేసిన పంటలకు భారీ వర్షాల వల్ల వాగులు గొర్రెలు చెరువు లు నదులు ఉప్పొంగి ప్రవహించడంతో వరద దాటికి పంటలు నీట మునగడమే కాకుండా కొట్టుకపోయాయి. నిర్మల్ జిల్లాలో 79 వ్యవసాయ కష్టాల పరిధిలో వర్షాలు వరదల వల్ల20, 000 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు అధికారులు వంచన వేస్తున్నారు. జిల్లాలోని కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు స్వర్ణ వాగు ప్రాజెక్ట్ గడ్డన్న శుద్ధ వాగు తో పాటు గోదావరి పరివాహక ప్రాంతమైన బాసర లోకేశ్వరం దిల్వార్పూర్ సోన్ లక్ష్మణ చందా ఖానాపూర్ కడెం దస్తురాబాద్ మండలాల్లో పత్తి సోయా మొక్కజొన్న వరి పసుపు తదితర పంటలు మూడు రోజులపాటు నీటిలోనే ఉండడంవల్ల అధిక నీటితో కూలిపోయినట్టు రైతులు పేర్కొంటున్నారు. దీనికి తోడు సారంగాపూర్ నర్సాపూర్ కుబీర్ కుంటాల తదితర మండలాలు చెరువు అలుగులు వాగుల వల్ల వరదల్లో తీవ్ర నష్టం జరిగినట్టు రైతులు పేర్కొంటున్నారు. నిర్మల్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల రైతులు సాగు చేసుకున్నాం పంటలు నష్టపోవడంతో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందించినట్టు తెలిపారు. జిల్లాలోని 79 వ్యవసాయ క్లస్టర్లలో ఏఈవోలు ఆయా కష్టాల పరిధిలో భారీ వర్షాలు వరదల వల్ల దెబ్బతిన్న వివిధ పంటలను సర్వే నెంబరు ఫోటో రైతు పేరు పంట నష్టం ఎకరాలు తదిత వివరాలను నమోదు చేసుకొని ఆన్లైన్ చేశారు. జిల్లాలో మొత్తం 12,804 రైతులు 19530 ఎకరాల్లో వివిధ పంటలు నష్టపోయినట్టు తెలిపారు. ఇందులో వరి పంట 59 82 ఎకరాలు పత్తి 38:40 సోయా 62 86 మొక్కజొన్న 18 85 పసుపు 10 62 ఆయిల్ సీడ్ పంట 326 ఎకరాలు నష్టపోగా మిగతాది పప్పు దినుసులు పంటలు కూరగాయ పంటలు నష్టపోయినట్లు అధికారులు సర్వే నిర్వహించారు. వాన కాలంలో పంటలు సాగు చేసుకునేందుకు దుక్కులు దునడాన్ని మొదలుకొని విత్తనాలు వేయడం కలుపు తీయడం ఎరువులు వేయడం కూలీల ఖర్చులు పిచికారి మందులతో ఎకరానికి 10,000 వరకు ఖర్చు వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే అధిక వర్షాలు



ఆపై వరదలు పంటలను నీటిలో ముంచడంతో పంట పొలాల్లో నీరు నిలిచిపోవడం వల్ల కూలిపోయి పంట చేతికి వచ్చే అవకాశాలు లేదని ఆయా గ్రామాల రైతులు కన్నీటి పర్యవంతమవుతున్నారు. మరో నెలరోజులు కడితే పంటలు చేతికొచ్చి దశలో తాము పంట కోల్పోలువలసి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు వ్యవసాయ పంట భూములు కోతలు ఏర్పడి ఇసుక మేటలు కూడా వేయడంతో వాటిని తొలగించాలంటే వేలాది రూపాయల ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం సర్వే చేసి పంట నష్టం వివరాలను జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వా నికి ప్రతిపాదనలు పంపిన పరిహారంపై ఇంకా స్పష్టత రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారుఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల నేపథ్యంలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటేనే మేలు జరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. జిల్లాలో భారీ వర్షాలు వరదల వల్ల నష్టపోయిన పంటలను జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి వేడుమ బుజ్జి పటేల్ రామారావు పటేల్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు జరిగిన నష్టం పై విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పరిహారాన్ని ఎకరానికి 25 వేలు చెల్లించాలని బిజెపి ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుండగా అధికార పార్టీ మంత్రి మాత్రం ప్రభుత్వం ఆదుకుంటుంది అని చెప్పారు తప్ప ఎకరానికి ఇంత డబ్బులు ఇస్తామని ఎక్కడ స్పష్టం చేయకపోవడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకునేలా నష్టపరిహారాన్ని ప్రకటించి రెండు పంట పెట్టుబడికి బ్యాంకు రుణాలు అందించాలని జిల్లా రైతులు కోరుతున్నారు

# కొత్త కార్డుల కష్టాలు ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు

**వరంగల్ :** తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన ప్రభుత్వం.. కొత్త వారికి కూడా సెప్టెంబర్ కోటా రేషన్ విడుదల చేసింది. అయితే వీరిలో చాలా మందికి డీలర్లు రేషన్ ఇవ్వడం లేదు. కారణం ఈకేవైసీ పూర్తి చేయకపోవడం. కొందరు ఈకేవైసీ పూర్తి చేసినా.. ఆధార్ అప్‌డేట్ లేకపోవడంతో వారి రేషన్ కార్డు ఈకేవైసీ రావడం లేదు. దీంతో వారంతా ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసింది. జూన్ నెలలోనే మూడు నెలల రేషన్ పంపిణీ చేసిన ప్రభుత్వం సెప్టెంబర్ 1 నుంచి తిరిగి రేషన్ పంపిణీ ప్రారంభించింది. కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి కూడా సెప్టెంబర్ నుంచి రేషన్ పంపిణీ చేస్తున్నారు. అయితే కొత్తగా కార్డు పొందిన వారితో పాటుగా.. పాత రేషన్‌కార్డు హోల్డర్లకు ఆధార్ కార్డుకు సంబంధించిన ఓ ఇష్యూ వల్ల సమస్య ఎదుర్కొంటున్నారు. దీంతో డీలర్లు వారికి బియ్యం ఇవ్వడం లేదు. ఇంతకు సమస్య ఏంటి అంటే..రేషన్‌కార్డు దారులు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత రెండేళ్ల నుంచి చెబుతూనే ఉన్నాయి. పైగా ఈకేవైసీ అప్‌డేట్ కోసం గడువు పెంచుతూపోతున్నాయి. అయినా సరే ఇంకా కొందరు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయలేదు. అలానే తాజాగా మంజూరు చేసిన కొత్త రేషన్‌కార్డుల్లో కొత్తగా సభ్యులను చేర్చారు. వీరికి కూడా సెప్టెంబర్ నెలకు సంబంధించిన రేషన్ కోటా విడుదల చేశారు. అయితే వీరంతా బియ్యం




పొందాలంటే కచ్చితంగా ఈకేవైసీ చేయించాల్సిందే అంటున్నారు డీలర్లు. చాలా వరకు జిల్లాల్లో సుమారు 80 శాతం మందికి ఈకేవైసీ పూర్తి కాగా.. మరో 20 శాతం మంది మాత్రం ఇంకా పూర్తి చేయలేదు. దీంతో వారికి రేషన్ బంద్ చేస్తామని డీలర్లు చేబుతున్నారు. అయితే వీరిలో కొందరు ఈకేవైసీ చేయించుకున్నప్పటికీ.. వీరి వేలి ముద్రలు అప్‌డేట్ కావడం లేదు. దీని గురించి ఆరా తీయగా.. సదరు వ్యక్తుల ఆధార్ కార్డు అప్‌డేట్ కాలేదని.. అందుకే వారి ఈకేవైసీ ప్రక్రియ పూర్తి కాలేదని తెలిసింది. చిన్నారులకు ఆధార్ కార్డు అప్‌డేట్ చేయకపోవడం వల్ల వారు ఈకేవైసీకి దూరం అయ్యి.. రేషన్ బియ్యం పొందలేని పరిస్థితి నెలకొంది. దీంతో వీరంతా ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే పలు జిల్లాల్లో ఆధార్ కేంద్రాలు తక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని మండలాల్లో ఆధార్ కేంద్రాలు లేవు. దీంతో వీరు ఇతర మండలాలకు వెళ్తున్నారు. దీంతో పలు ఆధార్ కేంద్రాల వద్ద జనాలు పెద్ద సంఖ్యలో క్యూ కడుతున్నారు. అధికారులు మరిన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది అంటున్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ ఆలస్యం అయినా పర్లేదు కానీ.. ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకుంటే మంచిది అంటున్నారు. ఆధార్‌కు ఈ-పాస్ యంత్రాన్ని అనుసంధానం చేయడంతో.. తప్పుడు వ్యక్తులు బియ్యం తీసుకోవడానికి వీలుండదు. అందుకే కేవైసీ నిబంధన తప్పనిసరి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల చోరీకి పాల్పడింది

-మొదటిపేజీ తరువాయి

వచ్చాయో ఆ ఎమ్మెల్యేలు అంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌ను కలిశామని అంటున్నారు.

కాగా, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. బీఆర్?ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఇదే అంశంపై తెలంగాణ స్పీకర్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ స్పీకర్ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించారు. వారి వద్ద నుంచి వివరణ తీసుకున్నారు. స్పీకర్ పంపిన నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు.. యూ టర్న్ తీసుకున్నారు. తాము కాంగ్రెస్‌లో చేరలేదని బీఆర్ఎస్‌లోనే ఉన్నామని స్పష్టం చేశారు.

### రైతుల కష్టాలను చూపిస్తే కేసులు పెట్టడం దుర్మార్గం.. టీ న్యూస్ రిపోర్టర్‌పై పోలీసుల తీరుపై కేటీఆర్ ధ్వజం

యూరియా కష్టాలను చిత్రీకరిస్తున్నారని ఖమ్మం జిల్లాకు చెందిన టీ న్యూస్ రిపోర్టర్ సాంబశివరావుపై అక్రమ కేసులు పెట్టడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. రైతుల కష్టాలు చూపిస్తే పోలీసు కేసులు పెట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇది రైతుల సమస్యలను పరిష్కరించే సమయం. జర్నలిస్టులను వేధించే సమయం కాదని కాంగ్రెస్ సర్కార్‌కు కేటీఆర్ హితవుపలికారు. రైతుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం, వాటిని బయటపెట్టినందుకు జర్నలిస్టులను, మీడియాను బెదిరించడం ఎంతమాత్రం సరికాదని సూచించారు. ఇది ప్రభుత్వ నిరంకుశత్వానికి, ఇందిరమ్మ పోలీస్ రాజ్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ చాలా ముఖ్యమని అన్నారు. దాన్ని అణిచివేయడానికి పోలీసులను వాడటం అప్రజాస్వామికమని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే సాంబశివరావుపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

### సర్కార్ నడుపుతున్నారా?.. సర్కస్ నడుపుతున్నారా?: కేటీఆర్

సర్కార్ నడుపుతున్నారా?.. సర్కస్ నడుపుతున్నారా? అంటూ రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల నగరంలో నిన్న ఒక చిన్నారి తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో పడిపోయిందని.. అదృష్టవశాత్తూ పాప ప్రాణాలు దక్కాయి. చేసిన తప్పును దిద్దుకోవాల్సిన మున్సిపల్ శాఖలోని మూడు విభాగాలేమో ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. "తప్పు హైడ్రాది అని జీహెచ్ఎంసీ ప్రకటిస్తే.. తప్పు మాది కాదు జల మండలిది అని హైడ్రా చేతులు దులుపుకుంది. ఆ వెంటనే అసలు మాకేం సంబంధం లేదని జలమండలి చేతులెత్తేసింది!. మున్సిపల్ శాఖను కేవలం కాసుల వేటకు వాడుకోవడంలో రేవంత్ బిజీగా ఉంటే, ఆయన శాఖలోని విభాగాలేమో సమన్వయలేమితో నగరవాసులకు ప్రత్యక్ష నరకం చూపిస్తున్నాయి" అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గోదావరి, కృష్ణా పుష్కరాలపై స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

ఘాట్స్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహకంలోని ఆలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి అనువైన వాటిని ఎంపిక చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతోపాటు ఇతర ప్రముఖ ఆలయాలను సందర్శించి ప్రత్యేకంగా జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరివాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతోపాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి ఘాట్స్ వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ప్రతీ ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరుగా ఘాట్స్ డిజైన్లు రూపొందించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల్లో పర్యాటక శాఖ, నీటిపారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందో.. లేదో?: మంత్రి సంచలన వ్యాఖ్యలు

ఆదిలాబాద్ : తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను హామీలు ఇచ్చే పరిస్థితులో లేనని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందో.. లేదో అంటూ హాట్ కామెంట్స్ చేశారు ఒకవేళ తాను గెలిచినా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనేది కచ్చితంగా చెప్పలేనన్నారు. బోధన్‌ను రెవెన్యూ డివిజన్ చేయమని వచ్చిన స్థానికుల వద్ద మంత్రి స్థానంలో ఉన్న జూపల్లి ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ఎటువంటి హామీని ప్రజలకు ఇవ్వలేనని, వచ్చే ఎన్నికల్లో తాను గెలిచినా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందో.. రాదో అని అన్నారు. తాను కూడా గెలుస్తానో.. లేదో అనే విషయం కచ్చితంగా చెప్పలేని పరిస్థితుల్లో నియోజకవర్గానికి ఎటువంటి హామీ ఇవ్వలేనన్నారు మంత్రి జూపల్లి.

## సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయి



**హైదరాబాద్:** సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఇతర ఖనిజాల వైపు కూడా మళ్లుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి సీఎండీ బలరాంతో కలిసి సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సింగరేణి మారుతోంది. ఈ సంస్థ కేవలం ఉపాధికే పరిమితం కాకుండా స్థానికులకు ఒక నమ్మకం కలిగిస్తోంది. సింగరేణి సంస్థకు అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాకులు దక్కకపోవడం, కొత్త బ్లాకులు కేటాయించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కర్ణాటకలోని రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్‌లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో సింగరేణి పాల్గొంది. రాగి, బంగారం మైనింగ్‌ను ఏ సంస్థ చేసినా సింగరేణికి 37.75శాతం రాయల్టీ వస్తుంది. కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలి. గ్రీన్ ఎనర్జీలో కూడా ఈ సంస్థ ప్రవేశించింది. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోంది. మన రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయి. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయి. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు వ్యక్తులకు వెళ్లాయి" అని భట్టి విక్రమార్క వివరించారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళ్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు.

సంపాదకీయం

# విలీనానికి నైజాం ఆక్షేపణ

దేశానికి స్వాతంత్య్రం వచ్చే నాటికి దేశవ్యాప్తంగా 565 సంస్థానాలు ఉండేవి. బ్రిటీష్ పాలకులు స్వాతంత్య్రం ఇస్తూనే... సంస్థానాలు ఇండియాలో కలవాలో లేదో నిర్ణయించుకునే అవకాశం సదరు పాలకులకే ఇచ్చారు. ఫలితంగా... మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి కాశ్మీర్, జునాఘడ్, హైదరాబాద్ (నైజాం). ఆ పరిస్థితుల్లో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్... ప్రత్యేక శ్రద్ధ పెట్టి... జునాఘడ్ సంస్థానాన్ని భారత్‌లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకార్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ... మారణ కాండకు తెగబడ్డారు. స్వాతంత్య్రం వచ్చాక దాదాపు 13 నెలలపాటూ... తెలంగాణ ప్రజలు చూడని నరకం లేదు. కనీసం తినడానికి తిండి, తాగడానికి నీళ్లు కూడా లేకుండా చేశారు. పొట్టకూటికోసం వర్తక వ్యాపారాలకై వచ్చిన శ్వేత జాతీయులు , రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో సమస్త భారతావనిని అంతర్భాగం చేసుకోగా, ఎన్నో సుదీర్ఘ పోరా టాలు, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్య్రం సాధించినా, నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ ప్రాంతం స్వతంత్రం కావడానికి సంవత్సరంకు పైగా సమయం పట్టింది. 1724-1948 మధ్యకాలం 224 సంవత్సరాల పాటు 8 తెలంగాణ జిల్లాలు, 5 మరట్వాడా జిల్లాలు, 3 కర్ణాటక జిల్లాలతో కలిపి 16 జిల్లాల హైదరాబాద్ రాష్ట్రం మూడు భాషలతో కొనసాగింది. హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పరిపాలనా చివరి అంకంలో ఖాసిం రజ్వీ నేతృత్వంలో రజాకార్ల దళాల దురాగతాలు సహించరాని వైనాయి. ఉద్యమ కారులను గురి చేసిన క్రూరాతిక్రూర అమానుష చిత్రహింసలకు హద్దులు లేకుండా పోయాయి. 90 రకాల పన్నుల విధింపే కాకుండా తమ పలుకు బడిలోని ప్రజలను బానిసలుగా చూస్తూ , వెట్టి చాకిరీలు చేయించు కున్నారు . ప్రజల సొమ్ముతో జల్సాలు చేసుకున్నారు. ఎదిరిస్తే కాల్చి చంపారు. మత మార్పిడులు బలవంతంగా చేశారు. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయలను అణచివేశారు. స్థానీయ భాషలను, అనాదిగా ఉన్న సంప్రదాయాలను హీనంగా చూశారంటే తెలుగు వారి దుర్గతి స్పష్టమవుతుంది. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో ఆర్యసమాజ్, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ పోరాటాలు, కవులు, రచయితలు తమతమ పాత్రలు నిర్వహించి, నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజా చైతన్యానికి కృషి సల్పారు. నల్గొండలో పురుడు పోసుకున్న నిజాం వ్యతిరేక పోరాటం రాజ్యం అంతటా విస్తరించింది. రావి నారాయణ రెడ్డి, చంద్ర రాజేశ్వరరావు , మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, బొమ్మగాని ధర్మభిక్షం, మాడపాటి హన్మంతరావు , సురవరం ప్రతాపరెడ్డి, కాళోజీ నారాయణరావు, దాశరథి, షోయబుల్లా ఖాన్, అనభేరి ప్రభాకర్ రావు, జమలాపురం కేశవరావు, లక్ష్మీనర్సయ్య, బద్దం ఎల్లారెడ్డి, మగ్ధూం మొహియుద్దీన్, దొడ్డి కొమురయ్య, కోదాడ నారాయణరావు , బెల్లం నాగయ్య, సింగిరెడ్డి భూపతిరెడ్డి, రాంజీగోండు, కొమురం భీం, రఘునాధరావు కాచే , అలుగు వీరమ్మ, కిషన్ మోదాని, లక్క కిష్టయ్య, బత్తిని మొగిలయ్య, కాటం లక్ష్మీ నారాయణ, మర్రి చెన్నారెడ్డి, వందేమాతరం రాంచందర్ రావు , కర్నె వెంకట కేశవులు ఒక్కరేమిటి... వివిధ పోరాట మార్గాలలో, ఎందరో త్యాగధనులు తమతమ పాత్రలను పోషించి, ప్రాణాలను ఫణంగా పెట్టారు. నారాయణరావు పవార్, శంశాబాద్ గంగారామ్ తో కలిసి ఏకంగా నిజాం పైనే బాంబులు విసిరి సంచలనం సృష్టించారు. దాశరథి కారాగారంలో గోడలపై నిజాం వ్యతిరేక కవితలు రాశారు. కాళోజి, సుద్దాల హనుమంతు, యాదగిరి లక్ష్మీనారాయణ లాంటి వారు జన బాహుళ్య కవితలల్లారు. ఇలా నిజాం వ్యతిరేక పోరాటాలు వివిధ రూపాల్లో ఉద్ధృతం అయిన వేళ . . .రజాకార్ల ఆగడాలు, భారత ప్రభుత్వానికి, నిజాంకు మధ్య జరిగిన అన్ని చర్చలూ విఫలమయ్యాయి. భారత దేశంలో విలీనానికి నిజాం అంగీకరించలేదు. రజాకార్ల ఆగడాలు మితిమీరి పోయాయి. మరోవైపు కమ్యూనిస్టుల సాయుధ పోరాటం సాగుతోంది. హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగా నైనా , లేక పాకిస్తాన్లో అంతర్భాగంగా నైనా ఉండాలని నిజాం ప్రయత్నిస్తూ, ఐక్య రాజ్య సమితికి నిజాం, భారతదేశంపై ఫిర్యాదు చేయడానికి దూతలను సైతం పంపాడు. పోరాటానికి దేశాల నుండి ఆయుధ సంపత్తిని పొందే కృషి సల్పారు. 1946 - 1948ల మధ్య హైదరాబాదు రాజ్యంలో నెలకొన్న పరిస్థితులు అత్యంత ఉద్రిక్తమైనవి. హైదరాబాదుకు స్వతంత్ర ప్రతిపత్తి కావాలని ఆశిస్తూ, దాన్ని ప్రత్యేక దేశంగా గుర్తించాలని నిజాం ప్రతిపాదించాడు. ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సైనిక విభాగమైన రజాకార్ల కు చెందిన ఖాసిం రజ్వి రంగంలోకి దిగడం దానివల్లనే జరిగింది. వాస్తవ పరిస్థితిని నిజాం రాజుకు అర్ధమయ్యేలా చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించి, 1947 నవంబర్ 29న యథాతథ స్థితి ఒప్పందం కుదిరింది. 1947 ఆగష్టు 15కు పూర్వపు పరిస్థితికి ఒక సంవత్సరం పాటు కట్టుబడి ఉండాలనేది ఈ ఒప్పంద సారాంశం. నవాబు స్వయంగా ఢిల్లీకి వెళ్లి సర్దార్ పటేల్‌ను కలిసి, 1947 నవంబర్ 29వ యధాతథ ఒప్పందంపై మౌంట్‌బాటన్ నిజాం నవాబు సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా హైదరాబాదులో భారత్ తరపున ఏజంట్ జనరల్‌గా కె.ఎం.మున్షీ నియమితుడయ్యాడు. అయినా నైజాం, ఆయన నియమిత సైన్యం ఆగడాలు ఆగలేదు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. ఆదివాసీలు ఏకమై ఎదురు తిరిగారు. ఎంతో మంది ఉద్యమ నేతలు, కళాకారులు... అందరూ తమ ప్రాణాలు ఫణంగా పెట్టారు. ఉద్యమం అత్యంత తీవ్ర స్థితికి చేరిన స్థితిలో, కేంద్ర ప్రభుత్వం నిజాం సంస్థాన్ని ఇండియాలో కలిపేయమని సర్ధార్ వల్లభాయ్ పటేల్‌కి సూచించగా, ఈ క్రమంలోనే "ఆపరేషన్ పోలో," పేరుతో నాటి భారత హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో " పోలీసు చర్య" చేపట్టడం జరిగింది. జనరల్ జె. ఎన్. చౌదరి నాయకత్వంలో 1948 సెప్టెంబర్ 13 న సైనిక చర్య ప్రారంభమైంది. భారత సైన్యం విడివడి విజయవాడ, బీదర్ వైపుల నుండి నలు వైపులా ముట్టడికి ముందుకు సాగాయి. ఓటమిని తప్పించుకో లేని నిజాం, దిక్కు తోచక, లేక్ వ్యూ అతిథి గృహంలో ఉన్న భారత ఏజెంట్ మున్షీని కలిసి, లొంగు బాటు నిర్ణయాన్ని ప్రకటించాడు. బొల్లారం వద్ద నిజాం, సర్దార్ పటేల్ ముందు తలవంచి, లొంగి పోవడంతో, సైనిక చర్య సెప్టెంబర్ 17 న సఫలీకృతమైంది. తద్వారా హైదరాబాద్ రాజ్యం, భారత యూనియన్లో విలీనమైంది. నిజాం ప్రధాన మంత్రి లాయక్ అలీని తొలగించి, ఖాన్ రజ్వీని ఖైదు చేశారు. తర్వాత లాయక్, రజ్వీ పాకిస్తాన్ పారి పోయారు. శాసన సభ రద్దు చేయబడి సెప్టెంబర్ 18న సైనిక చర్యను సఫలం చేసిన జే. ఎన్. చౌదరి, సైనిక గవర్నర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు . ఎం. కె. వెల్లోడి ముఖ్యమంత్రి గా, నియుక్తు లైనారు. 1956 ఏప్రిల్ 1న నిజాంకు , భారత ప్రభుత్వానికి ఒప్పందం కుదిరి, నిజాంకు ఏడాదికి పన్నులు లేకుండా, యాభై లక్షల రూపాయల భరణం చెల్లింపు కు, ప్రపంచంలో నిజాం ఎక్కడికి వెళ్ళినా హైదరాబాద్ పూర్వపు రాజుగా బిరుదులు కొనసాగింప బడేందుకు, ప్రభుత్వం అంగీకరించింది. అలా 1956 అక్టోబర్ 31 వరకు నిజాం రాజ్ ప్రముఖ్ గా కొనసాగారు.

# నేపాల్‌లో అనూహ్య సంక్షోభం



నేపాల్ చరిత్రలో 239 ఏళ్లపాటు కొనసాగిన రాచరిక పాలన దేశ రాజకీయాలను ఒకే వంశాధిపత్యం కింద కట్టిపడేసింది. ఆ కాలంలో రాజ్యాంగ హక్కులు, ప్రజాస్వామ్య అవకాశాలు లేకపోవడంతో ప్రజల వాణి నిశ్శబ్దంలో నలిగిపోయింది. 2008లో రాజ్యాన్ని అధికారికంగా రద్దు చేసి ప్రజాస్వామ్య గణతంత్రాన్ని ప్రకటించడంతో కొత్త దశ ఆరంభమైనప్పటికీ, గత 27 ఏళ్ల ప్రజాస్వామ్య ప్రయాణం మాత్రం స్థిరత్వాన్ని అందించలేక పోయింది. ప్రధానులు వరుసగా మారిపోవడం, కూటమి ప్రభుత్వాలు కూలిపోవడం, అంతర్గత విభేదాలు పెరగడం ప్రజల్లో తీవ్ర నిరాశను కలిగించాయి. కేవలం రెండు దశాబ్దాల్లోనే 13 కంటే ఎక్కువ ప్రధానులు పదవిలోకి వచ్చి వెళ్లడం రాజకీయ అస్థిరతకు బలమైన సాక్ష్యం. మావోయిస్టు తిరుగుబాట్లు, వర్గపోరాటాలు, సైన్యపు పాత్రపై అనుమానాలు ఈ సంక్షోభాన్ని మరింత పెంచాయి. ప్రజా ఉద్యమాల సమయంలో సైన్యం కీలక పాత్ర పోషించినప్పటికీ, తాజాగా జరిగిన సంఘటనల్లో ప్రభుత్వ భవనాలు, పార్లమెంట్, జైళ్లపై దాడులు జరుగుతున్నా సైన్యం ప్రేక్షకపాత్రలో మిగిలిపోవడం విశ్లేషకుల సందేహాలకు కారణమైంది. కేవలం 34 గంటల వ్యవధిలో ప్రభుత్వం కూలిపోవడం వెనుక బాహ్య శక్తుల పరోక్ష ప్రమేయం ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి. గత 27 ఏళ్లలో ప్రభుత్వం 28 సార్లు మారడం ఒక భయానక రాజకీయ అస్థిరతకు ప్రతీక. ప్రజాస్వామ్యం పేరుతో ఏర్పడిన ప్రభుత్వాలు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోలేకపోవడం వల్ల రాజకీయ వ్యవస్థపై నమ్మకం క్షీణిస్తోంది. ఆర్థిక రంగంలోనూ ఈ అస్థిరత తీవ్ర ప్రతికూలతను మిగిల్చింది. స్థూల ఉత్పత్తి పెరుగుదల నిలకడగా కొనసాగక పోవడం, నిరుద్యోగం పెరగడం, లక్షలాదిమంది యువకులు విదేశాలకు వలస వెళ్ళడం సమస్యలను మరింత తీవ్రతరం చేశాయి. పెట్టుబడులు నిలిచిపోవడం, అభివృద్ధి ప్రాజెక్టులు అర్ధాంతరంగా ఆగిపోవడం ప్రజలకు మరో భారం అయ్యింది. అంతే కాకుండా నేపాల్ భూభౌగోళిక పరిస్థితి, భారతదేశం - చైనా వ్యూహాత్మక పోటీలు కూడా ఈ సంక్షోభంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇరు దేశాలు తమకు అనుకూలమైన శక్తులను మద్దతు ఇస్తూ నేపాల్ అంతర్గత రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం సోషల్ మీడియా వేదికలను నియంత్రించే ప్రయత్నం మరింత భగ్గుమన్నది. సెప్టెంబర్ తొలి వారంలో ప్రభుత్వం 26 సోషల్ మీడియా యాప్‌లను నిషేధించగా, ఇప్పటికే అసంతృప్తితో ఉన్న యువత పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టింది. కాఠ్మాండు సహా అనేక ప్రాంతాల్లో ఘర్షణలు చెలరేగాయి. పోలీసులు లాఠీచార్జీలు, టియర్‌గ్యాస్, రబ్బరు బుల్లెట్లు వాడగా నిరసనలు మరింత హింసాత్మక మయ్యాయి. ప్రభుత్వ భవనాలు, జైళ్లపై దాడులు జరిగి, ఖైదీలు తప్పించుకోవడం పరిస్థితిని మరింత కల్లోలంలోకి నెట్టింది. ఈ ఘర్షణల్లో 20 నుండి 30 మంది వరకు ప్రాణాలు కోల్పోగా, 600 నుండి 1000 మందికి పైగా గాయపడ్డారు. వందలాది మంది అరెస్టయి వ్యాపారం, రవాణా, ప్రజా జీవనం పూర్తిగా స్థంభించి పోయింది. ఈ పరిణామాల మధ్య ప్రధానమంత్రి కె.పీ. శర్మ ఓలి రాజీనామా చేయవలసి వచ్చింది. అలాగే చాలామంది ప్రజా ప్రతినిధులు రాజీనామాలు చేయడం, కొందరు నేపాల్ నుంచి క్షణాల్లో తప్పించుకు వెళ్లడం యాధృచ్ఛికంగా కాక, అనివార్యంగా జరిగాయి. మాజీ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సుషీలా కర్కీని మధ్యంతర ప్రధానిగా నియమించాలని ప్రజలు డిమాండ్ చేశారు. పరిస్థితులు అదుపు తప్పడంతో నేపాల్ ఆర్మీ కీలక భవనాల భద్రతను స్వాధీనం చేసుకుని కాఠ్మాండు వీధుల్లో సైనిక గస్తీలు పెంచింది. ఈ ఉద్యమం కేవలం సోషల్ మీడియా నిషేధానికి వ్యతిరేకంగా మాత్రమే కాక, అవినీతికి వ్యతిరేకంగా వ్యవస్థ మార్పు కోసం జరుగుతున్న పోరాటంగా పరిణమించింది. ముఖ్యంగా యువతలో రాజకీయ నాయకత్వం అవినీతిపరమైందన్న భావన బలపడింది. పారదర్శకత లేకపోవడం, ఎన్నికల ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందన్న ఆరోపణలు పెరిగాయి. అందువల్లే ఈ ఉద్యమాన్ని 2006లో జరిగిన "జన ఆందోళన్"తో పోలుస్తున్నారు. ఆ సమయంలో రాజు గ్యానేంద్ర పాలనను ప్రజలు కూలదోయగా, ఇప్పుడు అదే తరం మరోసారి మార్పు కోసం వీధుల్లోకి రావడం చరిత్రాత్మకంగా భావించబడుతోంది. అంతర్జాతీయ వేదికలపై కూడా నేపాల్ పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. భారతదేశం ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ శాంతియుత పరిష్కారం కోరింది. చైనా సరిహద్దు భద్రత కోసం నేపాల్‌లో స్థిరత్వం అవసరమని స్పష్టం చేసింది. అమెరికా, యూరోపియన్ యూనియన్ నిరసనకారుల స్వేచ్ఛను గౌరవించాలని, బలప్రయోగం ఆపాలని హెచ్చరించాయి. ఐక్యరాజ్యసమితి అవసరమైతే మానవహక్కుల కమిషన్ ద్వారా విచారణ జరిపేందుకు సిద్ధమని ప్రకటించింది. సార్క్ దేశాలు ఈ సంక్షోభం ప్రాంతీయ శాంతి భద్రతపై ప్రభావం చూపకుండా చర్చలు జరపాలని సూచించాయి. భవిష్యత్తులో నేపాల్ ముందున్న సవాళ్లు విస్తారమైనవే. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేసి పారదర్శక ఎన్నికలు జరపడం అత్యవసరం. నిరసనల్లో జరిగిన ప్రాణనష్టం, పోలీసు దౌర్జన్యాలపై న్యాయపరమైన విచారణ తప్పనిసరి. యువత అభిప్రాయాలను గౌరవిస్తూ వారిని పాలనా ప్రక్రియలో భాగస్వామ్యం చేయడం అవసరం. ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడం, ప్రజల నమ్మకాన్ని తిరిగి సాధించడం కీలకం. ఈ క్రమంలో పొరుగు దేశాలు, అంతర్జాతీయ సమాజం సహకరించాల్సిన అవసరం ఉంది. ఈ సంక్షోభం నేపాల్‌లో తరాల మార్పుకు సంకేతం. ఇది కేవలం ఒక ప్రభుత్వ పతనం కాదుబీ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవాలనే, అవినీతిని నిర్మూలించాలనే, యువతకు కొత్త భవిష్యత్తును అందించాలనే సామాజిక ఆకాంక్షను ప్రతిబింబిస్తోంది. సైన్యం తాత్కాలిక భద్రతా బాధ్యతలు చేపట్టినా ప్రజాస్వామ్య వ్యవస్థ పునరుద్ధరణే ఈ ఉద్యమానికి తుదిలక్ష్యం. అంతర్జాతీయ సహకారం, ముఖ్యంగా భారతదేశం మద్దతుతో నేపాల్ మరోసారి స్థిరమైన ప్రజాస్వామ్యాన్ని సాధించాలి.

# పితృరుణం తీర్చడం పుత్రుల కర్తవ్యం



బాధ్రపద మాసములో కృష్ణ పక్షమును మహాలయ పక్షము అంటారు. ఈ పక్షమున అన్ని వర్గముల వారు తమ పెద్దలు మరణించిన తిథిని బట్టి ఆయా తిథులలో తర్పణ శ్రాద్ధకర్మలు చేయుదురు. ఉత్తరాయణము దేవతల కాలము గనుక ఉత్తమ కాలమని, దక్షిణాయణము పితృకాలము, కనుక అశుభ కాలమని మన పూర్వుల విశ్వాసము. ఈ మహాలయ పక్షములో ప్రతి దినమును గాని, ఒకనాడు గాని శ్రాద్ధము చేయవలెను. అట్లు చేసినవారి పితరులు సంవత్సరము వరకును సంతృప్తులగుదురని స్కాంద పురాణము నాగర ఖండమున ఉంది. సూర్యుడు కన్యారాశిలో ప్రవేశించగానే పితరులు తమ పుత్ర, పౌత్రుల దగ్గరకు వస్తారని చెప్ప బడింది. మహాలయ అమావాస్య నాడు వారు తమ సంతతి ద్వారం దగ్గరే నిలబడతారు. ఆ రోజు వారికి శ్రాద్ధ కర్మ నిర్వర్తించక పోతే దీవెనకు బదులుగా శపించి వెళ్ళి పోతారు అని పెద్దలు అంటారు. మహాలయ పక్షం/శుద్ధ పూర్ణిమ పితృ పక్షంలో వరుసగా పదిహేను రోజులు పితృ దేవతలు పూజలకు ఉద్దేశించినవి. పితృ దోషం అంటే ఒక శాపం. గత జన్మలో ఎవరైనా వృద్దులకు కాని, తల్లి తండ్రులకు కాని కష్టం కలిగించి ఉంటే లేదా వ్యక్తికి తీవ్రమైన అనారోగ్య సమస్యలు కష్టాలు కలుగుతూ ఉంటే దానికి కారణం ఆ వ్యక్తి యొక్క తల్లి దండ్రులు లేదా పూర్వీకుల చేత చేయబడిన దోషాలు కారణ మవుతాయి. పూర్వీకులు చేసిన కొన్ని దోషాల వలన వారి తర్వాతి తరం వారు కష్టాల పాలవడం పితృ దోషాలకు గురికావడం జరుగుతుంది. జాతక చక్రంలో ఇటువంటి దోషాలను గుర్తించ వచ్చు. పితృదోషాల వలన అనేక రకాలైన సమస్యలు కలుగు తాయి. ఉదాహరణకు ముఖ్యమైన పనులు పూర్తి కాక ముందే ఆటంకాలు, వైఫల్యాలు ఎదురు కోవడం, గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలగడం. కుటుంబంలో స్త్రీకి చిన్న వయసులో వైధవ్యం ప్రాప్తించడం, కుటుంబం లోని వ్యక్తికి మానసిక స్థితి సమతుల్యత లేకుండా ఉండడం, ముఖ్యంగా సంతానా భాగ్యం లేక పోవడం, పుట్టిన సంతానం జీవించక పోవడం, సంతానం వలన తీవ్ర సమస్యలు వంటివి. ప్రతి మనిషీ తన జీవితంలో పితృఋణం తీర్చాలి. దీనివలన పితరులు తృప్తి చెందుతారు. వారికి ముక్తి లభిస్తుంది. తమ సంతానం పితృ ఋణం తీర్చక పోతే వారికి ముక్తి లభించదు. మహాలయ పక్షం రోజుల్లో వారసులు వదిలే తర్పణాలు పితృ దేవతలకు ఆకలి దప్పులు తీరుస్తాయి. సంతృప్తి చెందిన పితృ దేవతలు ఆశీర్వాదం వంశీకుల ఉన్నతికి కారక మవుతుంది. ఈ పక్షం రోజుల్లో ఇతర శుభ కార్యాలేవి ఆరంభం చేయ కూడదు. మహాలయ అమావాస్య రోజున తర్పణ కార్యక్రమం చేశాక దేవతా పూజలకు శ్రీకారం చుట్టాలి. ఈ పక్షం రోజుల్లో శ్రాద్ధ కర్మ నిర్వర్తించటం చేత పితరులకు తృప్తి కలుగుతుంది. భాద్రపద బహుళ పాడ్యమి నుండి అమావాస్య వరకు ఊర్ధ్వరశ్మి నుండి పితృప్రాణం భూమిపై వ్యాపించి ఉంటుంది. పితరులను ఉద్దేశించి, వారి ఆత్మను తృప్తి పరచటానికి శ్రద్ధతో అర్పించేదే శ్రాద్ధం. ఆత్మ శరీరాన్ని వదిలి వెళ్ళాక దాని సూక్ష్మాతి సూక్ష్మ అంశం అటూ ఇటూ తిరుగుతూ ఉంటుంది. వారి వారి కర్మాను సార ఫలం లభిస్తుంది. పితృ ఋణం నుండి ముక్తి పొందటం చాలా కష్టం. తల్లి దండ్రులు సంతానం కోసం ఎంత తపిస్తారో వెల కట్టడం సాధ్యం కాదు. పితృ గణాల శ్రాద్ధ కర్మ గౌరవ ప్రదంగా చేయటం సంతానం తప్పని సరి విధి. శ్రాద్ధ కాలం ప్రారంభమైందని తెలియగానే పితృదేవతలు తమ తమ వారిని స్మరించుకుంటూ మనోమయ రూపంలో శ్రాద్ధ స్థలం చేరుకుంటారు. నిజానికి, ప్రతి మాసం లోను అమావాస్య, పితరుల పుణ్య తిథిగా భావించ బడినా, మహాలయ అమావాస్యకు విశేష ప్రాముఖ్యత ఉంటుంది. ఆ రోజు సమస్త పితృ దేవతా విసర్జనం జరుగుతుంది. తమ పితరుల పుణ్య తిథి వివరాలు తెలియని వారు, పితృ పక్షంలో ఆ తిథి నాడు కారణ వశాన శ్రాద్ధం పెట్టలేని వారు మహాలయ అమావాస్య నాడు శ్రాద్ధం, దానం, తర్పణం చేస్తారు. ఎవరూ శ్రాద్ధ విముఖులు కాకూడదు. శ్రాద్ధ మహిమను శాస్త్రాలు విస్తృతంగా పేర్కొన్నాయి. శ్రాద్ధం చేయటం వల్ల సంతానం ప్రాప్తిస్తుందని స్కాంద పురాణంలో చెప్ప బడింది. ఆదర పూర్వకంగా శ్రాద్ధ కర్మతో సంతోష పెడితే వారు తమ సంతత వారి ఆయువు, విద్య, ధనం, సంతానం, సమస్తం కలిగి ఉండేట్టు ఆశీర్వదిస్తారు. శ్రాద్ధ కర్మలో నువ్వులు, గూడ మిశ్రిత అన్నం సమర్పించిన దానం అక్షయం అవుతుంది. అన్ని దానాల లోను అన్న దానం ప్రధానమైనది. అన్న దానం ఎప్పుడు చేసినా మంచి ఫలితాన్నే ఇస్తుంది. కాని ఈ మహాలయ పక్షంలో చేసే అన్నదానం వలన అనంత కోటి యజ్ఞ ఫలితం ప్రాప్తిస్తుంది. ఏ రోజు శ్రాద్ధ కర్మ చేస్తే ఎటువంటి ఫలితం లభిస్తుందని వివిధ పురాణాల ఆధారంగా తెలుస్తుంది. ప్రతి సంవత్సరం చేసే శ్రాద్ధం కన్నా అతి ముఖ్యమైన శ్రాద్ధాలు ఈ మహాలయ పక్షం పదిహేను రోజులు చేయలేని వారు ఒక్క మహాలయమైన చేసి తీరాలి. ఆర్థిక ఆభావం వలన విద్యుక్తంగా శ్రాద్ధ కర్మలు చేయలేక పోతే, పితృ పక్షంలో కేవలం శాకంతో శ్రాద్ధం చేయవచ్చు. అది కూడా వీలు కాక పోతే గోవుకు గ్రాసం పెట్టవచ్చు, అదీ చేయలేని వారు ఒక నిర్జన ప్రదేశంలో నిల్చొని అపరాన్న సమయంలో రెండు చేతులు ఆకాశం వైపు పైకి ఎత్తి, పితృ దేవతలకు నమస్కరించ వచ్చు. శ్రాద్ధ కర్మ చేత పితృ దేవతలకు సంతృప్తి కలిగించిన వ్యక్తికి భౌతికంగా సుఖ సంతోషాలు, పరలోకంలో ఉత్తమ గతులు లభిస్తాయని శాస్త్రాల ద్వారా తెలుస్తోంది.

# గ్రామీణులకు అందుబాటులో సర్కార్ వైద్యం

**అగ్నిధార /న్యూస్ /సెప్టెంబర్/12** మానకొండూరు నియోజకవర్గం లోని తిమ్మాపూర్ మండలం పర్లపల్లి లో పల్లె దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గ్రామీణ ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో ఉంచాలన్నదే ప్రభుత్వ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన ను ఆయన ప్రారంభించించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో తేవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలను నెలకొల్పుతోందన్నారు. ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలతోపాటు ఆరోగ్య ఉపకేంద్రాల్లోనూ పూర్తిస్థాయిలో మందులు, వైద్య పరికరాలను అందుబాటులో ఉంచుతున్నామని ఆయన చెప్పారు. ఫలితంగా ప్రజలు ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారన్నారు. ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించకుండా సర్కారు దవాఖానాల్లో వైద్య సేవలను పొందాలని ఆయన కోరారు. ఆ తదనంతరం కార్యక్రమంలో పొలంపల్లి గ్రామంలో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి



రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, అనభేరి రాధాకిషన్ రావు, పోలు రాము, రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, కొండల్ రావు, బి,కొండయ్య గౌడ్, గోగూరి నర్సింహారెడ్డి, రెడ్డిగాని రాజు రాములు యాదవ్, బండారుపెల్లి లక్ష్మణ్, కొత్త రాజిరెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, కె.సంపత్, వినోద్ కుమార్, లింగయ్య, యాదగిరి ముత్యాల సంపత్, ఆశిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

**లాభాలవాట 20 వేలు చెల్లించాలి**

**పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి.**

**ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వినతి**

**సమస్యల పరిష్కారానికి మంత్రుల హామీ**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం)** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తమ యొక్క వేతనాలను పెంచాలని, లాభాల వాటా 20, వేలు చెల్లించాలని, అలాగే పెండింగ్ లో ఉన్న ఇతర అన్ని సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉప ముఖ్యమంత్రిని ప్రజా భవన్ లో కలిసి వినతి పత్రం అందజేశారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలనుండి వందలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నేటి ఉదయం ప్రజాభవన్ కు చేరుకున్నారు. కాంట్రాక్టు కార్మికులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి గుమ్మడి నరసయ్య ప్రజాభవన్ కి వచ్చి ప్రజావాణి ఇంచార్జి మాజీ మంత్రి చిన్నారెడ్డి తో కలిసి కాంటాక్ట్ కార్మికుల ప్రతినిధులను తీసుకొని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని కలిసి సమస్యలపై చించారు. సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులకు శ్రమతోనే లాభాలు వస్తున్నాయని అటువంటి కాంటాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారంలో సింగరేణి యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు రోజుకు 1285 రూపాయలు చెల్లిస్తుంటే సింగరేణిలో కేవలం రూ॥541 మాత్రమే చెల్లిస్తున్నారని ఫలితంగా ఒక్కొక్క కాంట్రాక్ట్ కార్మికుడు రోజుకు 744/- రూపాయలు నెలకు 19 344 /- రూ పాయలవు నష్టపోతున్నారని మంత్రికి తెలియజేశారు. ఇతర ప్రభుత్వ ప్రైవేట్ రంగ పరిశ్రమలైన ఎన్టిపిసి, ఓఎన్జిసి హెచ్ పి సి ఎల్ ఐ ఒసిఎల్ ఏపీఎండిసి స్టీల్ ఐటిసి సిమెంటు తదితర పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల జిఒ కు అదనంగా మూడు వేల నుండి 5000 రూపాయలు చెల్లిస్తున్నారని కానీ సింగరేణిలో ఒక్క రూపాయి కూడా చెల్లించడం లేదని, సెలవులు వైద్య సదుపాయం, ప్రమాద ఎక్స్ గ్రేసియా తదితర చట్టబద్ధ సౌకర్యాలు కూడా అమలు చేయడం లేదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కనీస వేతన జీఒల విడుదలలో కూడా జాప్యం జరుగుతున్నదని ఫలితంగా కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాలు పెరగడం లేదని వారు తెలియజేశారు. ఇతర ప్రభుత్వ పరిశ్రమంలో చెల్లిస్తున్న విధంగా సింగరేణిలో కూడా జీవో కు అదనంగా వేతనాలను చెల్లించాలని దీని మూలంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒక రూపాయి కూడా భారం పడదని వారు తెలియజేశారు. సింగరేణి సాధిస్తున్న లాభాలను కాంట్రాక్ట్ కార్మికులకు శ్రమ ఉన్నదని దానికి అనుగుణంగానే 20 వేలు లాభాల వాటా చెల్లించాలని వారు కోరారు. గతంలో సింగరేణి యాజమాన్యం హామీ ఇచ్చినటువంటి సెలవులు ఈఎస్ఐ,క్యాటగిరి ఆధారంగా వేతనాలు తదితర సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు తెలియజేశారు.

**వేతనాల పెంపుదల సమస్యల పరిష్కారానికి ఉపముఖ్యమంత్రి హామీ:**

కార్మికుల వినతి పై స్పందించిన ఉపముఖ్య మంత్రి సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క శ్రమ ఉన్నదని దానికి అనుగుణంగా వారి యొక్క వేతనాలు పెంచేందుకు,లాభాల వాటా పెంచెందుకు, ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీనికొసం అవసరమైతే అన్ని కార్మిక సంఘాలను పిలిచి యాజమాన్యం సమక్షంలో చర్చలు జరుపుతానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి జేఏసీ నాయకత్వం సింగరేణి సి ఎండి ఎన్ బలరాం నాయక్ మరియు కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకట స్వామి ని కలిసి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు కనీస వేతనాలు జి.ఒల పై చర్చించడం జరిగింది. త్వరలో జి.ఒ లు ఇస్తాం కార్మిక శాఖా మంత్రి హామి : ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి స్పందిస్తూ త్వరలోనే రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాలను పెంచుతామని. రాష్ట్ర ప్రభుత్వం పెంచాల్సిన వేతనాలను పెంచిన అనంతరం సింగరేణిలో అదనంగా చెల్లించాల్సాన వేతనాల గురించి చర్చిస్తామని. మిగతా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సింగరేణి సి ఎండి బలరాం నాయక్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్లెన్స్ అనుగుణంగా వేతనాలు అమలు చేస్తామని మిగతా సమస్యలైన ఈఎస్ఐ అమలు, పెయిడ్ హాలిడేస్ 15 లక్షల నష్టపరిహారం కేటగిరి ఆదారంగా వేతనాలు చెల్లించడం తదితర అంశాలను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కనీస వేతనాలు సలహా మండల చైర్మన్ ఐన్ టి యు సి నాయకులు జనక్ ప్రసాద్ గారు కా కార్మికులకు మద్దతు ప్రకటించి మాట్లాడుతూ కనీస వేతనాల బోర్డులో తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపామని జీవోలు వచ్చేంతవరకు ప్రభుత్వంపై జిఒశకుళ అదనంగా వేతనాలు పెట్టించేందుకు యాజమాన్యంపై ఒత్తిడి తెస్తానని, జేఏసీ పోరాటాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, భూపాల్ టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యంలు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్మికులకు అండగా ఉంటామని తెలియజేశారు. మంత్రులు, సి ఎండి గార్లు కాంటాక్ట్ కార్మికుల సమస్యలపై స్పందించిన హామీలు ఇచ్చినందుకు సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో హామీల అమలు కోసం భవిష్యత్ పోరాటాలకు కార్మికుల సిద్ధంగా ఉండాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు బి మధు యాకూబ్ షా వలి ,కరుణాకర్ ,యాకయ్య బాబు ,మల్లెల రామనాథం ,రామ్ సింగ్, భూక్యా రమేష్ వేల్పుల కుమారస్వామి, అరవింద్, మహేందర్, ఒదేలు, రాజశేఖర్ అరవింద్ స్వామి క్రాంతి, శరత్, రఘు, సాజిద్, అనిల్ విజయ్, మధుసూదన్ రెడ్డి సమ్మన్న తిరుపతమ్మ లక్ష్మి సారయ్య, సక్రం రాజేష్, క్రాంతి, రాజేందర్ రవి రమేష్, నాగేశ్వరరావు, శ్రీను తదితరులు నాయకత్వం వహించారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి సేవలు చిరస్మరణీయం

**సిపిఎం సీనియర్ నాయకులు చిలుక బాల్రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ మాజీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారామ్ ఏచూరి ప్రథమ వర్ధంతి జరిపారు. ఏచూరి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి సీనియర్ నాయకులు చిలుక బాల్రెడ్డి పూలమాల వేసి మాట్లాడుతూ ఏచూరి 2 దపాలు రాజ్యసభ సభ్యునిగా ఉత్తమ పార్లమెంటేరియన్ గా కొనసాగారని ఉన్నత కుటుంబాల్లో పుట్టి ఆర్థిక అసమానతలు వర్గాలు లేని సమాజం కావాలంటే ఈ దేశంలో దోపిడీ లేని సమాజం రావాలన్నా, కులం పేరుతో మతం పేరుతో మనుషుల మధ్య వైశ్యామ్యాలు పోవాలంటే మార్క్సిజం తప్ప వేరే మార్గం లేదని నమ్మి విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ లో జై నై ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కార్యదర్శిగా ఎన్నికైనరని చనిపోయే వరకు సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన



కార్యదర్శిగా కొనసాగారని అన్నారు. ఆయన అనేక దేశాలు తిరిగి వామపక్ష ఉద్యమం విస్తరణ కోసం అనేక ఉపన్యాసాలు చేశారన్నారు. శ్రీలంకలో ఆయన శిష్యుడు దేశ అధ్యక్షునిగా కొనసాగుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు జిల్లా నాయకులు పరుశురాములు మండల నాయకులు బాలయ్య, చంద్రయ్య, వెంకటయ్య, శ్రీనివాసులు, జగన్, మల్లేష్ ,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**అగ్నిధారన్యూస్ శంకరపట్నం /12** శంకరపట్నం మండలం మొలంగుర్ గ్రామానికీ చెందిన ఎల్ఐసి ఏజెంట్ తుమ్మ ప్రభాకర్ తండ్రి అయినా కీ తుమ్మ రఘుపతి ఫోటో వద్ద పూలు వేసి నివాళులు అర్పించిన ఎల్ఐసి ఏజెంట్ల సంఘం హుజురాబాద్ మరియు జమ్మి కుంటలి యాఫీ అధ్యక్షుడు మోకిరాల సంపత్ రావు ప్రధాన కార్యదర్శి మునీగాల సమ్మారావ్ కోశాధికారి గంట సంపత్ మరియు నాయకులు ఎనగందుల వెంకటేశ్వర్లు తిప్పని సమ్మయ్య మొలుపోజు శాంతాచారి ఎల్కేపల్లి రాజేష్ భోగం దశరథం మాతంగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చనిపోయిన మేస్త్రీ కి ఆర్థిక సహాయం

**ఆర్థిక సహాయం అందించిన మేస్త్రీల సంఘం అధ్యక్షుడు పి. కురుమూర్తి.**



**అగ్నిధారన్యూస్ చిన్నంబావి మండలం** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్య స్థితి తో అకాల మరణం చెందిన మేస్త్రి పోతుగంటి స్వాములు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మేస్త్రి సంఘం అధ్యక్షుడు పి. కురుమూర్తి పోతుగంటి స్వాములు అనే మేస్త్రి తమ అందరితో కలిసి మంచిగా ఉండేవాడని మంచి వ్యక్తి అని అలాంటి అతను తమ అందరికీ దూరమైనందుకు చాలా దుఃఖిస్తున్నామని మేస్త్రి సభ్యులు బొక్కలయ్య.ఆనంద్. నరసింహ. బాలచందర్. యాదగిరి. అన్నారు. వారి కుటుంబానికి మా మేస్త్రీల తరఫున పదివేల రూపాయలు వారి గృహిణికి ఇస్తూ వారి కుటుంబానికి మా మేస్త్రీల తరఫున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

## జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు

**కుటుంబ సభ్యులు అందరూ సద్వినియోగం చేసుకోగలరు.**


**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నేడు జర్నలిస్టుల కోసం ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది కావున ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఆమనగల్, కడ్తల్, తలకొండపల్లి మాడుగుల మండల మీడియా మిత్రులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శిబిరంలో అందించే సేవలు ఉచిత వైద్యుల కన్సల్టేషన్డయాగ్నస్టిక్ పరీక్షలుఆరోగ్యంపై అవగాహన మా ప్రధాన దృష్టి వ్యాధి నివారణ సంరక్షణముందస్తుగా వ్యాధులను గుర్తించడం ఆరోగ్యంపై అవగాహన కల్పించడం.సమాజానికి సమాచారం చేరవేసే జర్నలిస్టు మిత్రులు,తమ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది అని ఆయన అన్నారు.వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన అన్నారు.

## దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి నివాళులు

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలం ముద్వే న్ గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ శ్రీ పాతి వెంకట్ రెడ్డి వారం క్రితం అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించడం జరిగింది. గ్రామంలోని ఫంక్షనల్లో ఏర్పాటు చేసిన దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూల మాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా మాడుగుల మండలం సింగిల్ విండో చైర్మన్ తిరుమలరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ సత్యం,మాజీ వైస్ ఎంపీపీ జోగు వీరయ్య, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ రాజ వర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రమేష్, మహేష్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

http://www.agnidharanews.com
అగ్నిధార

# వికలాంగులకు వృద్ధులకు పెన్షన్ పెంపు పై తాహాసిల్దార్ కార్యాలయం ముట్టడి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో పింఛన్ల పెంపుపై ఎమ్మార్పీఎస్ నాయకుడు మేడి పాపన్న ఆదేశాల మేరకు తాహాసిల్దార్ కార్యాలయాల ముట్టడి వికలాంగుల పెన్షన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెంచాలని, అదేవిధంగా వృద్ధులు వితంతులు ఒంటరి మహిళలు, నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ రూపాయల 4000 ఇవ్వాలని అన్నారు.అలాగే దరఖాస్తు చేసుకున్నావారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ ద్వారా డిమాండ్ చేస్తున్నాం అన్నారు నిరుపేదలైన వికలాంగులకు న్యాయం చేయాలని లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు కలకొండ యాదగిరి మాదిగ, కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ దూల రామస్వామి అచ్చంపేట నియోజకవర్గం ఇన్చార్జి దొబ్బల నరసింహులు, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# యాజమాన్యం మొండివైఖరి, కాలయాపన వల్ల స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించాం

**గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు వెల్లడి.**




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి లో గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన తరువాత గత సంవత్సర కాలంగా రెండు సార్లు డైరెక్టర్ (పా )తో, ఒకసారి సి అండ్ ఎండి తో సమావేశాలు జరిగినప్పటికీని ఒప్పుకున్న అంశాలను కూడ సర్క్యులర్ లు జారీ చేయకుండ కాలయాపన చేయడంతో గుర్తింపు సంఘం ఏఐటియుసి తో శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో జరిగిన స్ట్రక్చర్ సమావేశాన్ని యాజమాన్యం మొండివైఖరి కి నిరసనగా బహిష్కరించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించిన అనంతరం సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆఫీస్ కి వెళ్లి అక్కడ వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ సమావేశాల్లో ఒప్పుకుని అమలు చేయడం లేదని వారు ఆరోపించారు. ముఖ్యంగా సింగరేణి లో కార్మికుల స్వంత ఇంటి పథకంపై యాజమాన్యం వేసిన కమిటీ ఇంతవరకు ఒక సమావేశం జరుగ లేదని, దీనిపై 2009 వ సంవత్సరంలో స్వంత యింటి పథకంపై యాజమాన్యం సర్క్యులర్ ఇచ్చినప్పటికీ నీ అనాడు కార్మికులు ఇష్టం పడలేదని,దాన్నే అమలు చేయండి అంటే కాలయాపన చేయడం వలన కార్మికవర్గం నష్టపోతున్నదని వారు పేర్కొన్నారు. అదేవిధంగా మెడికల్ బోర్డు విషయంలో పది సంవత్సరాలనుండి కొనసాగిన ఆనాడు లేని ఏసీబీ బూచి చూపి బోర్డు ఆపడం యాజమాన్యం చేసిన తప్పు అని, దీన్ని గతంలో లాగా మెడికల్ బోర్డు పెట్టాలని డిమాండ్ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి అందులో నుండి 35 శాతం వాటా ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగిందని, కానీ యాజమాన్యం ప్రకటించకుండా కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు. అదేవిధంగా ఇన్కమ్ టాక్స్ విషయంలో కోల్ ఇండియా మాదిరిగా పెర్క్ పై రికవరీ చేసిన వాటిని రిఫండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని, కానీ సింగరేణి లో లాభాల్లో వాటా ఇస్తున్నాము కాబట్టి ఇవ్వలేమని అంటున్నారని, .ఇది సరైన విధానం కాదని చెప్పడం జరిగిందని, కానీ యాజమాన్యం దీనిపై నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తుందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణి లో ఎన్నడూ లేని విదంగా ట్రాన్స్ఫర్ పాలసీ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని దీన్ని మార్చమంటె ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని కానీ అధికారుల కు వారికి ఇష్టం వచ్చినట్టు బదీలీలు చేస్తున్నారని వారు ఆరోపించారు. సింగరేణి లో ఈ.పి ఆపరేటర్ల ప్రమోషన్ ల విషయంలో డి నుండి సి, సి నుంచి బి ఆపరేటర్లకు ఒప్పుకున్నా, ఇంతవరకు దీనిపై సర్క్యులర్ జారీ చేయలేదని, కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు. సింగరేణి లో డిస్మిస్ కార్మికులకు మరొకసారి అవకాశం ఇవ్వాలని కోరగా నాన్చివేత ధోరణి ని కొనసాగిస్తున్నారని, వారి సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి లో అన్ని క్యాడర్ స్కీం లను పరిష్కరించాలని డిమాండ్ చేయగా దాని పై కూడా కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు. సింగరేణి లో మారుపేర్ల విషయం పైన యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశంలో అంగీకరించి, అడ్వకేట్ జనరల్ నుండి అభిప్రాయం రావాలని పేర్కొంటూ పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తున్నారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో 2018 నుండి పెండింగ్లో ఉన్న, తిరస్కరించిన డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ 2024 సర్క్యులర్ ప్రకారం అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి లో కాంట్రాక్టు వర్కర్స్ కు హై పవర్ వేతనాలను ఇవ్వాలని కోరగా, పరిష్కారం చేయకుండా నాన్చివేత ధోరణి ని అవలంబిస్తూ కార్మికుల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. సింగరేణి లో అర్హత కల్గిన ఓవర్ మెన్ లకు ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేయగా ఖాళీలు లేవని తాత్సారం చేయడం వలన వాళ్ళ సీనియారిటీ దెబ్బ తింటున్నదని వారు పేర్కొన్నారు. సింగరేణి లో మైనింగ్ /ట్రేడ్స్ మెన్ ల సూటబుల్ జాబ్ విషయంలో యాజమాన్యం ఒప్పుకొని చాలా కాలం అయిందని, దీనిపై యాజమాన్యం మొండి వైఖరి పట్ల తీవ్రంగా వ్యతిరేకస్తున్నామని వారు తెలిపారు. సింగరేణి లో క్లరికల్ ఖాళీలు భర్తీ చేయడంలో యాజమాన్యం పూర్తిగా వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. రెండు సంవత్సరాల గడిచినా ఇంతవరకు పరీక్ష పెట్టక పోవడం వలన కొంతమంది కోర్ట్ కు వెళ్లడం జరిగిందని వారు తెలిపారు. సింగరేణి లో ఎన్-వన్ విషయంలో యాజమాన్యానికి నయాపైసా నష్టం లేకున్నా దానిపై నిర్ణయం తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు.కార్మికుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఈరోజు జరుగవలసిన స్ట్రక్చర్ మీటింగ్ ను బహిష్కరించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ఇంకా కాలయాపన చేస్తే ఏఐటియుసి ఆద్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఇంకా స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన వారిలో సింగరేణి లెవెన్ కమిటీ సభ్యులు, గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు మిరియాల రంగయ్య, కే.సారయ్య, వై.వి.రావు. కే. వీరభద్రయ్య,ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్,వంగ వెంకట్, మోటపలుకుల రమేష్ తదితరులు ఉన్నారు.

# పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ కు పితృ వియోగం





## మృత దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణానికి చెందిన మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ పిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్ తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఠాకూర్ రతన్ సింగ్ అనారోగ్యంతో బాధపడుతు గుండె పోటు తో మరణించడం జరిగింది .విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ వారి నివాసానికి చేరుకొని మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాలాజీ సింగ్ నీ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్,సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుమ్మ కొండా రాములు,శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన సర్దార్ పాషా కొడుకు జమీల్ పాషా గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఓవైసీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబానికి 6000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 రూపాయలు అందించారు ఈ కార్యక్రమంలో, ఖానాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్రాం రెడ్డి కరుణాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రమేష్, శివాజీ శ్రీనివాస్ చారి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ


**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు కోమ్మగొని యాదయ్య గౌడ్ అనారోగ్యంతో తెల్లవారుజామున మృతి చెందారు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మృతుని నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎద్మ సత్యం, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు బావుండ్ల మధు, మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,మాజీఎంపీటీసీ మల్లేష్, మాజీ ఉప సర్పంచ్ మదన్ మోహన్ రావు,కిషోర్,తాండ్ర తిరుపతయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి అండగా ఉంటా

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**



కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామానికీ చెందిన గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు కొమ్మగొని యాదయ్య గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గ్రామానికి చేరుకొని మృత దేహానికి పూల మాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఆయన వెంట జిల్ల ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గుమ్మకొండ రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు

## పిసిసి నేత బాలాజీ సింగ్ కి పితృ వియోగం

**మృత దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోనీ మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయుడు రతన్ సింగ్ అనారోగ్యంతో బాధపడుతు గుండె పోటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వారి నివాసానికి చేరుకొని మృత దేహానికి పూల మాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈకార్యక్రమంలో,మున్సిపాల్టీ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, రాచోటి శ్రీశైలం కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బావండ్ల మధు, మాజీ ఎంపీటీసీలు శేఖర్, గుత్తి వెంకటయ్య, రమేష్ గౌడ్ భగత్ సింగ్,నరసింహ, రామకృష్ణ, పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ట్రస్ట్ ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం అజాలాపురం గ్రామానికి చెందిన కేషమోని ఇంద్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి సాను భూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధగోని రమేష్ గౌడ్ నరసింహ రవి సత్తయ్య, శేఖర్ గౌడ్ కుమార్ లింగం గౌడ్, శంకర్ గౌడ్ బుచ్చయ్య రమేష్ గోరెట్ల పరమేశ్ జంగయ్య, రేవల్లి మహేష్ జంగయ్య, బీరప్ప,మహేష్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎల్ఐసి ఏజెంట్ల సంఘం ప్రతినిధులు

**అగ్నిధారా/ న్యూస్/ శంకరపట్నం /12** శంకరపట్నం మండలం మొలంగుర్ గ్రామానికీ చెందిన ఎల్ఐసి ఏజెంట్ తుమ్మ ప్రభాకర్ తండ్రి అయినా తుమ్మ రఘుపతి ఫోటో వద్ద పూలు వేసి నివాళులు అర్పించిన ఎల్ఐసి ఏజెంట్ల సంఘం హుజురాబాద్ మరియు జమ్మికుంట లియాఫీ అధ్యక్షుడు మోకిరాల సంపత్ రావు ప్రధాన కార్యదర్శి మునీగాల సమ్మారావ్ కోశాధికారి గంట సంపత్ మరియు నాయకులు ఎనగందుల వెంకటేశ్వర్లు తిప్పని సమ్మయ్య మొలుపోజు శాంతాచారి ఎల్కేపల్లి రాజేష్,భోగం దశరథం ,మాతంగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇలాంటి జట్లపై ఎవరైనా ఆడతారు.. అతడికి ముమ్ముందు కఠిన సవాలు'




ఆసియా కప్-2025 టీ20 టోర్నమెంట్లో తమ తొలి మ్యాచ్‌లో టీమిండియా ముగ్గురు స్పెషలిస్టు బౌలర్లతో బరిలోకి దిగింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో మ్యాచ్‌లో చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మిస్టరీ స్పిన్ బౌలర్ వరుణ్ చక్రవర్తి, ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాలను ఆడించింది. ఇక యూఏఈతో మ్యాచ్‌లో కేవలం ఏడు పరుగులే ఇచ్చి కుల్దీప్ నాలుగు వికెట్లు కూల్చగా.. బుమ్రా, వరుణ్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. అయితే ఆల్‌రౌండర్ల కోటాలో బరిలోకి దిగిన అక్షర్ పటేల్ ఒక వికెట్ తీయగా.. శివం దూబే అద్భుత గణాంకాలు నమోదు చేశాడు. రెండు ఓవర్ల బౌలింగ్‌లో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి ఏకంగా మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ నేపథ్యంలో శివం దూబే గురించి టీమిండియా మాజీ క్రికెటర్ సదగోపన్ రమేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "టీ20లలో హార్దిక్ పాండ్యా భారత మూడో సీమర్‌గా సేవలు అందించేవాడు. అయితే, ఇప్పుడు శివం దూబే మూడో సీమర్‌గా ఉన్నాడు. యూఏఈతో మ్యాచ్‌లో అతడు అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అయితే, అలాంటి జట్టులపై ఎవరైనా రాణించగలరు. ముమ్ముందు కాస్త పటిష్ట జట్లను ఎదుర్కొంటున్నపుడు అతడికి కఠిన సవాలు ఎదురవుతుంది. రింకూ సింగ్‌ను కాదని శివం దూబేను జట్టులోకి తీసుకోవడానికి కారణం.. అతడు మూడో సీమింగ్ ఆప్షన్‌గా అందుబాటులో ఉంటాడని మాత్రమే కదా!.. ఏదేమైనా శివం దూబేపై మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచుతున్న విషయం స్పష్టమవుతోంది. అతడు దానిని నిలబెట్టుకుంటేనే పరిస్థితులు ముమ్ముందు ఎలా ఉంటాయో తెలుస్తుంది" అని సదగోపన్ రమేశ్ తన యూట్యూబ్ చానెల్ వేదికగా అభిప్రాయాలు పంచుకున్నాడు.

### తొలి మ్యాచ్‌లో ఘన విజయం

కాగా యూఏఈ వేదికగా సెప్టెంబరు 9న ఆసియా కప్-2025 టోర్నీ ఆరంభమైంది. ఈ ఖండాంతర ఈవెంట్లో టీమిండియా.. పాకిస్తాన్, ఒమన్, యూఏఈతో కలిసి గ్రూప్-'ఎ'లో ఉంది. ఈ క్రమంలో తమ తొలి మ్యాచ్‌లో యూఏఈతో ఆడిన టీమిండియా తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచి .. శుభారంభం అందుకుంది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న భారత్ యూఏఈని 57 పరుగులకే ఆలౌట్ చేసింది. ఆ తర్వాత కేవలం 4.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. తదుపరి చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో సెప్టెంబరు 14న టీమిండియా తలపడనుంది.

## మరింత అగాథంలోకి రూపాయి



అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత అగాథంలోకి జారింది. చరిత్ర లోనే ఎప్పుడూ లేని స్థాయిలో 88.47కు పతనమయ్యింది. అమెరికా, భారత్ మధ్య చోటు చేసుకుంటున్న టారిఫ్ ఆందోళ నలు రూపాయి విలువను చరిత్రలో ఇది వరకు ఎప్పుడు లేని కనిష్ట స్థాయికి పడేలా చేస్తున్నాయి. గురువారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 36 పైసలు పతనమై 88.47కి దిగజారి.. ఆల్‌టైం కనిష్ట స్థాయిని చవి చూసింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.11 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.47 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 5న 88.38 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత భారీ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లకు తోడు, విదేశీ నిధుల బయటకు తరలిపోవడం, డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని అగాథంలోకి నెట్టాయి.

## భారీగా తగ్గిన హెూండా బైక్ ధరలు



కేంద్ర ప్రభుత్వం టూ-వీలర్స్‌పై జీఎస్టీ స్లాబ్‌ను 28% నుంచి 18%కి తగ్గించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీని వల్ల 350 సీసీ, ఆ లోపు సామర్థ్యం ఉన్న బైక్‌ల ధరలు గణనీయంగా తగ్గుతాయి. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ప్రముఖ టూ-వీలర్ల తయారీ సంస్థ హెూండా, తమ బైక్‌ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. వినియోగదారులకు మరింత చేరువయ్యేలా ఈ ధరల తగ్గింపు ఉంటుందని కంపెనీ తెలిపింది. ఈ జీఎస్టీ తగ్గింపు నిర్ణయం టూ-వీలర్ పరిశ్రమకు ఊతమిస్తుందని, అమ్మకాలు పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. హెూండా కంపెనీ ఈ జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాన్ని నేరుగా వినియోగదారులకు బదిలీ చేయనుంది. మోడల్‌ను బట్టి గరిష్ఠంగా రూ.18,000 వరకు ధరలు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా, యాక్టివా స్కూటర్‌పై రూ.7,000, డియో స్కూటర్‌పై రూ.7,000, యాక్టివా 125పై రూ.8,000 వరకు తగ్గింపు ఉంటుందని హెూండా పేర్కొంది. అలాగే, హెూండా షైన్ 100సీసీపై రూ.5,000, హార్నెట్ 2.0పై రూ.13,000, సీబీ350పై రూ.18,800 వరకు ధరలు తగ్గే అవకాశం ఉంది. ఈ ధరల తగ్గింపుతో టూ-వీలర్లను కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది శుభవార్త. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం, దానిని అనుసరించి హెూండా తీసుకున్న చర్యలు టూ-వీలర్ మార్కెట్‌లో సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. ధరలు తగ్గడం వల్ల మధ్యతరగతి ప్రజలకు బైక్‌లు మరింత అందుబాటులోకి వస్తాయి. ఇది అమ్మకాల వృద్ధికి దోహదం చేయడంతో పాటు, ఇతర కంపెనీలు కూడా తమ బైక్‌ల ధరలను తగ్గించేందుకు ప్రోత్సహిస్తుంది. మొత్తంగా, ఈ నిర్ణయం భారతీయ టూ-వీలర్ పరిశ్రమకు ఒక కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందని, ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు చేస్తుందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# విద్యార్థులకు చట్టాల పైన అవగాహన కల్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి రజని

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి. రజని అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు బాల్య వివాహాలపై నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తకోట భవనంలో జిల్లాలోని వివిధ మండలాల గణిత శాస్త్ర ఉపాధ్యాయులతో సమావేశం అయ్యి విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మరియు ఉపాధ్యాయులకు పోష్ యాక్ట్ గురించి వివరించారు. అదేవిధంగా కొత్తకోటలోని భవితా సెంటర్ ను సందర్శించి




దివ్యాంగ పిల్లలను పలకరిస్తూ పిల్లల యొక్క సామర్థ్యాల గురించి వారి ఆరోగ్య సంబంధిత విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివేకానంద, పార లీగల్ వాలంటీర్ ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్బీఐ భారీ భూకొనుగోలు ముంబై రియల్ ఎస్టేట్‌లో సంచలనం

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) రియల్ ఎస్టేట్ రంగంలో భారీ అడుగు వేసింది. ఇప్పటికే ముంబై మింట్ రోడ్‌లోని ప్రధాన కార్యాలయం, అనేక ఆస్తులు కలిగి ఉన్నప్పటికీ, ఇప్పుడు కొత్త ప్రదేశాన్ని సొంతం చేసుకోవడం చర్చనీయాంశమైంది. ఈ నిర్ణయంతో ఆర్బీఐ తన ఉనికిని మరింత బలోపేతం చేయాలని చూస్తోంది.ఆర్బీఐ ముంబై మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి 4.61 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఈ కోసం ఏకంగా రూ.3,472 కోట్లు చెల్లించింది. ఈ మొత్తం ఈ ఏడాది రియల్ ఎస్టేట్ రంగంలో జరిగిన అతిపెద్ద భూమి కొనుగోలు విలువగా గుర్తించబడింది. వ్యాపార వర్గాల ప్రకారం, ఇప్పటివరకు ముంబైలో ఇంత భారీ రేటుతో భూమి కొనుగోలు జరగడం ఇదే మొదటిసారి. ఈ భూమి ముంబైలోని మంత్రాలయ, బాంబే హైకోర్టు, ప్రముఖ కార్పొరేట్ హెడ్‌క్వార్టర్స్‌కు సమీపంలో ఉంది. ఇది నారిమన్ పాయింట్ ప్రాంతానికి దగ్గరగా ఉండటం విశేషం. నారిమన్ పాయింట్ దేశంలోనే అత్యంత ఖరీదైన వ్యాపార కేంద్రంగా గుర్తింపు పొందింది. అక్కడ భూమిని సొంతం చేసుకోవడం దాదాపు అసాధ్యమేనని నిపుణులు చెబుతారు. అలాంటి ప్రదేశంలో ఆర్బీఐ కొత్తగా భూమిని కొనుగోలు చేయడం పెద్ద విజయంగా భావిస్తున్నారు.ఈ ఒప్పందం రియల్ ఎస్టేట్ రంగంలో హాట్ టాపిక్‌గా మారింది. భారీ మొత్తంలో జరిగిన ఈ డీల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశమైంది. నిపుణుల అంచనాల ప్రకారం, ఈ కొనుగోలు ముంబై రియల్ ఎస్టేట్ విలువలను మరింత పెంచే




అవకాశం ఉంది. అంతేకాకుండా, భవిష్యత్‌లో ఇలాంటి ప్రీమియం ప్రదేశాల్లో ఆస్తుల ధరలు మరింత ఎగసిపడతాయని భావిస్తున్నారు. ఆర్బీఐ ఇప్పటికే అనేక ప్రధాన కేంద్రాల్లో ఆస్తులను కలిగి ఉన్నప్పటికీ, ముంబైలో మరో కీలక స్థలం సొంతం చేసుకోవడం వ్యూహాత్మకంగా చూస్తున్నారు. రాబోయే కాలంలో ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడంలో, కొత్త అవసరాలను తీర్చడంలో ఈ ప్రాపర్టీ ఉపయుక్తంగా మారనుంది.ఈ భారీ కొనుగోలు దేశవ్యాప్తంగా కూడా చర్చనీయాంశమైంది. ఎందుకంటే, ఇంత పెద్ద స్థాయిలో భూమిని సొంతం చేసుకోవడం ఆర్బీఐ స్థిరమైన ఆర్థిక శక్తిని ప్రతిబింబిస్తుంది. అదేవిధంగా, రాబోయే కాలంలో ఇతర ఆర్థిక సంస్థలకు కూడా ఇది ఒక ప్రేరణగా మారవచ్చని వ్యాపార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ముంబైలోని ప్రీమియం ప్రాంతంలో ఆర్బీఐ చేసిన ఈ భారీ భూమి కొనుగోలు ఈ ఏడాది దేశంలోనే అతిపెద్ద భూ ఒప్పందాల్లో ఒకటిగా నిలిచింది. ఇది కేవలం రియల్ ఎస్టేట్ రంగానికే కాకుండా, భారత ఆర్థిక రంగానికి కూడా ఒక కీలక మలుపు అని చెప్పవచ్చు.

# ఆసియా కప్ ప్రమోషన్‌లో పాకిస్థాన్ లోగో మాయం..

## పంజాబ్ కింగ్స్ ఎందుకిలా చేసిందంటే..!

ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఇంకా రెండు రోజులే ఉంది. సెప్టెంబర్ 14న దాయాది జట్లు నువ్వానేనా అన్నట్టు తలపడనున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఇరుజట్ల మధ్య జరుగతున్న తొలి మ్యాచ్ ఇది. అయితే.. పాక్‌తో మ్యాచ్‌కు బీసీసీఐ పచ్చజెండా ఊపడాన్ని చాలామంది జీర్ణించుకోలేకపోతున్నారు. మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్లు చేస్తున్నవారు కొందరైతే.. పాక్ పేరు లేకుండా పోస్టులు పెడుతున్నారు మరికొందరు. ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ సైతం అలాంటి పోస్ట్‌తోనే ప్రస్తుతం వార్తల్లో నిలిచింది. ఆతిథ్య యూఏఈపై భారీ విజయంతో ఆసియా కప్‌ను ఆరంభించింది భారత జట్టు. గ్రూప్ దశలో సూర్యకుమార్ యాదవ్ సేన ఆడబోయే తదుపరి మ్యాచ్ పాకిస్థాన్‌తోనే. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగబోయే ఈ గేమ్‌పైనే అభిమానులందరి దృష్టి ఉంది. ఈ నేపథ్యంలో భారత్, పాక్ మ్యాచ్ ప్రచారాన్ని పంజాబ్ కింగ్స్ జట్టు వినూత్నంగా చేస్తోంది. పాక్ జట్టు పేరు, ఆ టీమ్ లోగో ముద్రించకుండానే టీమిండియ రెండో మ్యాచ్ అంటూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది పంజాబ్ యాజమాన్యం. 'ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టుకు రెండో మ్యాచ్. లెట్స్ గో' అంటూ టీమిండియా విజయాన్ని కాంక్షించింది పంజాబ్. అయితే.. ఆ పోస్ట్‌లో భారత్ వర్సెస్ పాక్ అని ఉండాలి. కానీ, ప్రత్యర్థి పేరు, లోగో స్థానాన్ని ఖాళీగా ఉంచి పాక్‌పై తమ అయిష్టతను




వ్యక్తం చేసింది ఐపీఎల్ రన్నరప్. పంజాబ్‌కు చెందిన ఆటగాళ్లు పాక్‌తో క్రికెట్ వద్దే వద్దని అంటున్నారు. జలంధర్ వాస్తవ్యుడైన హర్భజన్ సింగ్ దాయాదితో క్రికెట్, వ్యాపారం అన్ని ఆపేయాలని డిమాండ్ చేశాడు. 'భారత్ - పాకిస్థాన్ మ్యాచ్ ఎల్లప్పుడూ అభిమానులను ఆకర్షిస్తూనే ఉంటుంది. కానీ, ఆపరేషన్ సిందూర్ తర్వాత పరిణామాలు మారిపోయాయి. దేశంలోని ప్రతి ఒక్కరూ ఇకపై పాక్‌తో క్రికెట్, వ్యాపారం ఏవీ వద్దనుకుంటున్నారు' అని భజ్జీ మీడియాతో వెల్లడించాడు.

# సెమీఫైనల్లో సాత్విక్ - చిరాగ్.. తొలి వరల్డ్ టూర్ టైటిల్ దక్కేనా!

ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యంతో మెరిసిన సాత్విక్ సాయిరాజ్ చిరాగ్ శెట్టి జోడీ మరో టైటిల్ వేటకు చేరువైంది. ప్రతిష్ఠాత్మక హాంకాంగ్ ఓపెన్ సూపర్ 500 టోర్నీలో ఈ స్టార్ జంట సంచలన ప్రదర్శనతో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం హెూరాహెూరీగా జరిగిన మూడు సెట్ల పోరులో జునైదీ అరిఫ్ రాయ్ కింగ్ యాప్ (మలేషియా) లను చిత్తు చేసింది. దాంతో.. వరుసగా రెండో టోర్నమెంటల్ లో సెమీస్ బెర్తు కైవసం చేసుకుంది భారత స్టార్ ద్వయం. హాకాంగ్ ఓపెన్‌లో సాత్విక్ సాయిరాజ్ చిరాగ్ శెట్టి జోడీ జైత్రయాత్ర కొనసాగిస్తోంది. 42వ ర్యాంక్ జోడీని మట్టికరిపించి క్వార్టర్ ఫైనల్ చేరిన ఈ ద్వయం అదే దూకుడు చూపించింది. బలమైన ఆటాకింగ్‌తో భారత జంటకు చెక్ పెట్టాలని భావించిన జునైదీ అరిఫ్ రాయ్ కింగ్ యాప్‌లకు చుక్కలు చూపించింది. ప్రత్యర్థి ఎత్తుల్ని చిత్తు చేస్తూ తొలి సెట్‌ను సాత్విక్ -సాయిరాజ్ 21-14తో కైవసం చేసుకున్నారు. అయితే.. రెండో సెట్‌లో అటాకింగ్ గేమ్‌తో మలేషియా షట్లర్లు 22-20తో పైచేయి సాధించారు. దాంతో.. మూడో సెట్ ఫలితంపై ఉత్కంఠ నెలకొంది. నిర్ణయాత్మకమైన ఈ సెట్‌లో సాత్విక్ - చిరాగ్ జోడీ టాప్ గేర్‌లో ఆడింది.తమదైన శైలిలో దూకుడు కనబరిచి జునైదీ - రాయ్ కింగ్ జంట సెమీస్ ఆశలపై నీళ్లు చల్లింది. ఈ ఏడాది తొలి బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్ వేటలో ఉన్న ఈ జోడీ శనివారం లిన్ బింగ్ వీ - చెన్ చెంగ్ కౌన్ (చైనీస్ తైపీ)తో తలపడనుంది.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం పేదల కల సాకారం

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**




**కోరుట్ల :** తెలంగాణ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందనీ,ఆ పథకాలలో ముఖ్యమైనది ఇందిరమ్మ ఇల్లు పేదలకు సొంత ఇంటి కల నిజం చేసేందుకు ప్రభుత్వం ఇళ్లను 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తోందనికోరుట్ల నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుఅన్నారు... మండలం సర్పరాజుపూర్ గ్రామంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇల్లు పథకంలో మండలంలోని సర్పరాజ్ పూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేశారు.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని లబ్ధిదారులు భూమి విజయ, పెంట లక్ష్మి, పెద్ది గంగు లు పూర్తిచేసుకుని శుక్రవారం రోజున గృహ ప్రవేశం చేశారు.. ఈ గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరై, నూతన గృహ ప్రవేశాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందనీ,ఆ పథకాలలో ముఖ్యమైనది ఇందిరమ్మ ఇల్లు పేదలకు సొంత ఇంటి కల నిజం చేసేందుకు ప్రభుత్వం ఇళ్లను 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తోందినీ అన్నారు..కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఇంత ఘనంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.. ఇల్లు లేని వారికి ఇది ఒక గొప్ప పండుగ వాతావరణంలా మారిందనీ గ్రామాల్లో, పట్టణాల్లో పేదలకు అందజేస్తున్న ఈ ఇళ్లు వారిలో నూతన ఉత్సాహం కలిగిస్తుందని, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.. ఇల్లు కలిగిన ప్రతి పేదవాడి ముఖంలో కనబడుతున్న ఆ ఆనందం ఇదే ఇందిరమ్మ ఇల్లు పథకం విజయానికి నిదర్శనం అని కొనియాడారు. నూతన గృహ ప్రవేశం అనంతరం లబ్ధిదారులకు నర్సింగరావు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినటువంటి తెలంగాణ ప్రభుత్వానికి , కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు,జువ్వాడి కృష్ణారావు కీ కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షుడు కొంతం రాజం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల నియోజవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేశ్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముక్కర లింబాద్రి, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, మాజీ జడ్పీటీసీ తోట గంగాధర్,గ్రామ శాఖ అధ్యక్షులు తోట నర్సయ్య,గంగారెడ్డి, గంగ మల్లయ్య,వివిధ హోదాల ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్నీ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తాం



**జయశంకర్ భూపాలపల్లి :** జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన ఏ ఐ లాబ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మహా ముత్తారం మండలంలో 2 కోట్ల 30 లక్షలతో నిర్మించిన కేజీవిబి జూనియర్ కళాశాల భవన ప్రారంబోత్సవం, మండలంలోని వివిధ గ్రామాల్లో 70 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారుల నిర్మాణానికి, 72 లక్షలతో నిర్మించ నున్న అంగన్వాడి భవనాలు, 7 గ్రామ పంచాయతీల్లో 1 కోటి 40 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యకు పెద్ద పీట వేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. నాణ్యమైన విద్యాబోధనకు డీఎస్సీ నిర్వహించిటీచర్ల నియామకం చేపట్టామని, 10 సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని తెలిపారు. విద్యార్థులకుకాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి తమ కాళ్ళపై తాము నిలబడాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. నా కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బంది లేకపోవడం వల్ల నన్ను ఆంగ్లమాధ్యమంలో చదివానని, నాలాగే విద్యార్థులు ఇంగ్లీష్ లో చదవాలని, బాలికా విద్యకు ఇబ్బంది కలగకూడదని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో మన ప్రాంతానికి పెద్ద ఎత్తున కెజిబివి, మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు.విద్యార్థులు ఒక ప్లాన్ ప్రకారం ప్రతి రోజు ఏదో ఒక పుస్తకం ఖచ్చితంగా చదవాలని, చదివిన చదువు తప్పక ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు.గ్రామంలో ఒక్కరు చదువుకున్నా ... వారు మాత్రమే కాకుండా మొత్తం గ్రామమే బాగుపడుతుందని తెలిపారు.10 వతరగతి పరీక్షలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. కెజిబివిలో 10 వతరగతి విద్యార్థులకు టి ఫైబర్ ద్వారా ఏ.ఐ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకుని గొప్ప స్థాయికి ఎదిగి మన గ్రామానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఈ.జి.ఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కోట రాజాబాపు, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని తిర్మల సమ్మయ్య, డీఈఓ రాజేందర్, ఈ ఈలు, కెజిబివి ఎస్ ఓ పుష్పవతి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**అంబార్ పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**



**కోరుట్ల :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆన్నారు.శుక్రవారం జిల్లాలోని కథలాపూర్ మండలం అంబర్ పేట్ గ్రామంలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సంధర్భంగా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను సిబ్బంది హాజరు ను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్య సిబ్బంది గర్భిణీల పేర్లను విధిగా నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. సాధారణ ప్రసవాలు 90% ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది ఇంటింటికి ఫీవర్ సర్వే చేయాలని అధికారులకు ఆదేశించారు ఆరోగ్య కేంద్రంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఆనంతరం కథలాపూర్ మండలంలోని అంబర్ పేట, చింతకుంట, భూషణ రావుపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మరియు గ్రామపంచాయతీ హెల్త్ సెంటర్ భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లుకు అర్హులైన లబ్ధిదారులను కలిసి నిర్మాణ పనులు మొదలు పెట్టని వారు ఉన్నట్లయితే వారిని వెంటనే మొదలు పెట్టించాలని, ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు. గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ఎన్ని గ్రౌండ్లింగ్ వరకు వచ్చాయని ఎన్ని స్లాబ్ దశకు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారికి సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు మంజూరయ్యేలా చొరవ చూపాలన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని అందుకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం రవాణా కూలీల వేతనా లు మాత్రం లబ్ధిదారులు చెల్లిస్తే ఇసుక ఉచితంగా సమకూరు తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి, ఈపిఆర్ఓ లక్ష్మణరావు,జిల్లా హౌసింగ్ పిడి ప్రసాద్,ఎమ్మార్వో,ఎంపీడీవో, వైద్య అధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు.!

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లోనూ ముమ్మరంగా తనిఖీలు చేపట్టి డ్రగ్స్ అమ్మకాలను పరిశీలించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడు తూ. పోలీసు శాఖ తరఫున విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని, డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డిడక్షన్ కిట్లు తెప్పించామని, అవసరానికి అనుగుణంగా మరిన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేఖా అగర్వాల్ హత్య కేసులో నిందితుల కోసం గాలింపు

**మేడ్చల్ :** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ని స్వాన్ లేక్ అపార్ట్మెంట్లోని 13వ అంతస్తులు జరిగిన రేణు అగర్వాల్ హత్య కేసు కు సంబంధించి దర్యాప్తు చేపట్టినట్లు బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ వెల్లడించా రు. ఇంట్లో పని చేయడానికి వచ్చిన వ్యక్తి ఈ హత్యకు పాల్పడి ఉంటాడని ప్రాథమికంగా అంచనా వేస్తున్నామని అన్నారు. మహిళను కత్తితో పొడవడమే కాకుండా గొంతు కోసి హత్య చేసినట్లు గుర్తించామని మీడియాకు వెల్లడించారు. ఈ అపార్ట్మెంట్లో భార్యాభర్త తో పాటు కుమారుడితో కలిసి ఉన్నట్లు తెలిసింది. రోజులానే ఈరోజు కూడా భర్త, కుమారుడు వ్యాపారం నిమిత్తం బయటకి వెళ్ళగా మధ్యలో రేణు అగర్వాల్ కు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో విధులు ముగించుకొని ఇంటికి త్వరగా వచ్చి చూడగా తాళం ఉండడంతో ప్లంబర్ సహాయంతో బాల్కనీ నుండి దిగి రాగా రక్తపు మడుగుల్లో పడి ఉన్న మహిళను చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారని ఘటన పైన దర్యాప్తు చేపట్టామని అన్నారు. అనుమానితులుగా ఉన్న ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టామని వెల్లడించారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

**గుగ్లోత్ రాములు నాయక్**

**కొమురం భీం ఆసిఫాబాద్ :** తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న ఐటిడిఏ ప్రాంతాల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ మరియు రోజువారీ వేతన ఉద్యోగులు ఈరోజు నుండి నిరవధిక సమ్మెకు దిగారు. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగ్లోత్ రాములు నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "వెన్నుదన్నులా పని చేస్తున్న కార్మికుల వేతన పరిస్థితులు దయనీయంగా ఉన్నాయి. పదే పదే భరోసాలు ఇచ్చిన ప్రభుత్వానికి గట్టి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చింది" అన్నారు.సమ్మె వల్ల ఏర్పడుతున్న సమస్యలు పాఠశాలలు, వసతిగృహాల్లో ఆహార ఏర్పాట్లు స్తంభించాయి వంట, వడ్డన వంటి పనుల కోసం పని చేయగల కార్మికులు లేరు. ఉపాధ్యాయులు బోధించడానికి నియమితులు? వంట చేయడానికి కాదు. భోజన విషయంలో ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి" అన్నారు.గత అనుభవాలు? భవిష్యత్తు హెచ్చరికలు గతంలో కార్మికుల సంఖ్య ఉన్నప్పటికీ ఆహార విషబాధ కేసులు చోటు చేసుకున్నాయి.ఇప్పుడు కార్మికులే లేనప్పుడు, విద్యార్థుల భద్రతను ఎలా నిర్ధారిస్తారు?" అని ప్రశ్నించారు.ఈ విషయంలో ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను బలిపశువులుగా చేయొద్దని హితవు పలికారు.


## విధుల్లో చురుకుదనం చూపించాలి



**కమాన్ పూర్:** విధుల్లో చురుకుదనం చూపెట్టాలని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి అన్నారు. గ్రామ పరిపాలన అధికారులుగా నియమితులై వారు తహసిల్దార్ ముస్త్యాల వాసంతి వద్ద శుక్రవారం తమ ఉద్యోగ చేరిక రిపోర్టును అందించారు. ఇందులో కారంగుల రవీందర్ (పేరా పల్లి) భూక్య జ్యోతి (నాగారం) దుర్గం నాగరాజు (రొంపి కుంట) క్లస్టర్లను కేటాయించారు. వీరితోపాటు కారంగుల అశోక్, దాసరి రాజేందర్ ,మంథని కృష్ణ, లకు క్లస్టర్లను కేటాయించలేదు. ఇందులో గుండారం జూలపల్లి కమాన్ పూర్ క్లస్టర్లు మిగిలి ఉన్నాయి. వీరికి త్వరలోనే కేటాయించడం జరుగుతుందని తహసిల్దార్ వాసంతి తెలిపారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడు తూ తమకు కేటాయించిన పనులను తూచా తప్పకుండా చేయాలని సక్రమంగా విధుల్లో హాజరై పనులు పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సతీష్ జూన్ అసిస్టెంట్ సముద్రాల కిరణ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే ఇక్కడ విధులు నిర్వహించిన గోస్కుల రజిత జూనియర్ అసిస్టెంట్ ను రామగిరి కి యధావిధిగా పంపించారు.

## సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులు.

## అడిషనల్ కలెక్టర్ బి.రాజా గౌడ్



**జగిత్యాల :** సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు)బి.రాజా గౌడ్ అన్నారు. అడిషనల్ కలెక్టర్ ఛాంబర్లో నూతనంగా అడిషన ల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన బి.రాజా గౌడ్ ను తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ అసోసియేషన్స్ జగిత్యాల శాఖల అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆయా సంఘాల ప్రతినిధులు కలిసి పుష్పగుచ్చాలు అందించి స్వాగతించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ గతం లో జగిత్యాల జిల్లా రెవెన్యూ అధ్యక్షుడుగా విశిష్ట సేవలు అందించారని అభినందించారు.ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వయోధికుల కోసం చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి పి.హన్మంత రెడ్డి,,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శులు కట్ట గంగాదర్,దిండిగాల విఠల్,రెవెన్యూ కుటుంబ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com